

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నేతన్నలకు ఆప్కో బకాయిల చెల్లింపు

- మొదటి విడతగా రూ.2 కోట్లకు పైగా విడుదల
- 7 డివిజన్లలో 84 సొసైటీల బ్యాంకు ఖాతాల్లో జమ
- త్వరలో మిగిలిన బకాయిలూ చెల్లిస్తాం : మంత్రి సవిత

4



రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు

# భావితరాల కోసమే విజన్



- శరీరానికి పోషకాలలాగే సమాజానికి మంచి పాలసీలూ అవసరం
- ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్
- వచ్చే మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా - 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి
- సాగునీటితో రాయలసీమలో కోస్తానుమించిన అభివృద్ధి
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు -ఎవరికీ నష్టం జరగదు
- టెక్నాలజీతో ఇంటెన్సివ్ కేర్ కాదు.. ఇంటిదగ్గరే హెల్త్ కేర్
- అమరావతిలో వే 2 న్యూస్ కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

2

## భూమి ఇస్తే.. మెడికల్ కాలేజీ కట్టినట్లా?

3

- కట్టకుండానే కట్టేశామని అబద్ధాలు చెబుతున్నారు
- జగన్‌పై సీఎం చంద్రబాబు సెటైర్లు...

## లండన్ మందులు మానేశారేమో.. మెడికల్ కాలేజీలపై పిచ్చి ప్రేలాపనలు





- జగన్‌పై హోంమంత్రి అనిత వ్యంగ్యబాణాలు
- ఆయన కట్టానంటున్న 17 కాలేజీలు ఇప్పటికీ పునాదుల్లోనే
- మొండిగోడల కళాశాలలకు సీట్ల మంజూరు సాధ్యమా?
- ధైర్యం ఉంటే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిద్దాం రండి
- బెంగుళూరులో ఫుల్‌టైమ్.. తాడేపల్లికి పార్ట్‌టైమ్ వచ్చి బురద జల్లడం మానుకోవాలి
- పీపీపీ విధానంలో 2027కి అన్ని కాలేజీలు పూర్తిచేస్తాం
- పీపీపీ అంటే భూతంలా చూపిస్తూ జనాన్ని భయపెట్టేందుకు జగన్ కుట్ర
- యాజమాన్య హక్కులన్నీ ప్రభుత్వానివే

3

## సరిపడా యూరియా నిల్వలు



- రైతులు ఆందోళన చెందొద్దు
- కృత్రిమ కొరత సృష్టిస్తే సహించం
- అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు
- అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం
- వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

4

## రాజకీయ లబ్ధికోసం ఆలయాలపై కుట్రలు

- టీటీడీపై వైసీపీ అసత్య ప్రచారాలకు అంతులేదు
- ఉనికి కోసమే భూమన చిల్లర మాటలు
- జగన్ హయాంలో దేవాదాయ ఆస్తులు దోచేసే యత్నం
- బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్

3

## చెత్తరహిత రాష్ట్రమే లక్ష్యం

- దేశంలోనే ఏపీని నెంబర్ వన్ స్థానంలో ఉంచుతాం
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీల్లో పలు సంస్కరణలు
- నిర్దేశించిన గడువుకు ముందే చెత్త మొత్తం తొలగిస్తాం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారంలో మంత్రి నారాయణ

7

## అందరికీ మెరుగైన విద్య, వైద్యం ప్రభుత్వ లక్ష్యం

- పీ4లో మరింత మంది భాగస్వాములు కావాలి
- కొత్త హెల్త్ ఇన్స్యూరెన్స్ పాలసీ రాష్ట్ర చరిత్రలో మైలురాయి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

6

## రాష్ట్రానికి పట్టిన చీడపురుగు జగన్

- నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి కోసం మంత్రి లోకేష్ కృషి అభినందనీయం
- సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ విజయవంతంతో కొత్త కుట్రలకు తెరలేపిన జగన్
- టెండర్లు రద్దు చేస్తాం, కూలగొడతామనడం పైశాచికత్వానికి పరాకాష్ట
- ప్రభుత్వంపై తప్పుడు విమర్శలను తిప్పికొట్టిన మంత్రి కొల్లు రవీంద్ర

5





రాష్ట్రపతి భవన్‌లో ఉప రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు. రాధాకృష్ణన్‌కు శుభాభినందనలు తెలుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

# భావితరాల కోసమే విజన్

- శరీరానికి పోషకాలలాగే సమాజానికి మంచి పాలసీలూ అవసరం
- ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్
- వచ్చే మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా - 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి
- సాగునీటితో రాయలసీమలో కోస్తానుమించిన అభివృద్ధి
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు -ఎవరికీ నష్టం జరగదు
- టెక్నాలజీతో ఇంటెన్సివ్ కేర్ కాదు.. ఇంటిదగ్గరే హెల్త్ కేర్
- అమరావతిలో వే 2 న్యూస్ కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు



మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో శుక్రవారం నిర్వహించిన వే 2 న్యూస్ కాంక్లేవ్‌లో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాభివృద్ధికి విజన్ కల్పన చేయటంతోపాటు.. దాన్ని సుసాధ్యం చేసే దిశగా పనిచేయాల్సి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భవిష్యత్ తరాల కోసమే విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇది తన బాధ్యతని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో వికసిత్ భారత్–2047 అమలు చేస్తుంటే.. రాష్ట్రంలో స్వర్ణాంధ్ర–2047 విజన్ సిద్ధంచేసి అమలు చేస్తున్నామన్నారు. శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు చెప్పారు. అమరావతిలో శుక్రవారం వే 2 న్యూస్ కాంక్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి వేర్వేరు అంశాలపై అభిప్రాయాలను వ్యక్తీకరించారు. వచ్చే దశాబ్దకాలంలో ఏపీ ఎలా ఉండబోతోందన్న అంశాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపులేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038నాటికి భారత దేశం నెంబర్–1 అవుతుంది. ఇందులో తెలుగువారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది.. గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028–29నాటికి రూ.29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029–2034నాటికి రూ.57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 2028–29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 2029–2034నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షలకు చేరుతుంది. ఇదేమీ అసాధ్యం కాదు. నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతోపాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. భారత్‌లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాతరంగా అమలు చేయాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

"సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేపట్టాం. అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు అవసరమే కానీ... సమాజం గురించే ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించివుంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను. ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం. పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

## మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు.. 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి

ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్‌స్టాపబుల్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని.. నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామన్నారు. దీనిపై మాట్లాడుతూ.. "విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతివంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపడుతున్నాం. అమరావతిలో ప్రారంభించిన ప్రతి పనీ రాబోయే మూడేళ్లల్లో పూర్తవుతుంది. రూ.50 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు పూర్తవుతాయి. ప్రధాని చేతుల మీదుగా ఇవి ప్రారంభమవుతాయి. 2019లో గెలిచి ఉంటే 2021నాటికి పోలవరం పూర్తయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకంవల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తి చేసి నీరిచ్చాం. హంద్రీ–నీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చాం." అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## అమరావతి అభివృద్ధి అక్కడితో ఆగదు

"అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటీ రాకముందు హైదరాబాద్‌లో ఎకరం రూ.లక్ష ఉండేది. ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారులలాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. అమరావతి అభివృద్ధి నిరంతరం. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే... అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు–విజయవాడ–తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం. విస్తరణ విషయంలోనూ ఏమాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



చైతన్యరథం

# భూమి ఇస్తే..

# మెడికల్ కాలేజీ కట్టినట్టా?



- కట్టకుండానే కట్టేశామని అబద్ధాలు చెబుతున్నారు
- జగన్‌పై సీఎం చంద్రబాబు సెటైర్లు...

అమరావతి (చైతన్య రథం): మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని జగన్ చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని.. పీపీపీ పద్ధతిలోనే చేపడుతున్నట్టు స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. అమరావతిలో శుక్రవారం వే 2 న్యూస్ కాంక్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి..మెడికల్ కళాశాలల అంశంపై బలమైన సమాధానమే ఇచ్చారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని జగన్ గ్యాంగును హెచ్చరించారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాలవల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని.. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నా మన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్‌లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకు వస్తున్నామన్నారు.

పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిస్తూ.. ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో ఎనిమిదేళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంత పురం. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గతంలో ట్యాంకర్లల్లో నీళ్లు తీసు కెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని, ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్లు ఇచ్చాక పరిస్థితి మారిందన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురంజిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైంద న్నారు. కేవలం సముద్రంలో వృథాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించు కుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ-4 ద్వారా పేదరికంలేని సమాజంతోపాటు ఆర్థిక అసమానతలు రూపు మాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# లండన్ మందులు మానేసి..

# మెడికల్ కాలేజీలపై జగన్ పిచ్చి ప్రేలాపనలు




- ఆయన కట్టానంటున్న 17 కాలేజీలు ఇప్పటికీ పునాదుల్లోనే
- మొండిగోడల కళాశాలలకు సీట్ల మంజూరు సాధ్యమా?
- ధైర్యం ఉంటే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిద్దాం రండి
- బెంగళూరులో ఫుల్‌టైమ్.. తాడేపల్లికి పార్ట్‌టైమ్ వచ్చి బురద జల్లడం మానుకోవాలి
- పీపీపీ విధానంలో 2027కి అన్ని కాలేజీలు పూర్తిచేస్తాం
- పీపీపీ అంటే భూతంలా చూపిస్తూ జనాన్ని భయపెట్టేందుకు జగన్ కుట్ర
- యాజమాన్య హక్కులన్నీ ప్రభుత్వానివే
- హెూంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి (చైతన్యరథం): లండన్ మందులు వేసుకోకుండా మెడికల్ కళాశాలల గురించి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. జగన్ నిర్మించానని చెబుతున్న మెడికల్ కాలేజీలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మెండిగోడల మధ్య వైద్య విద్య అభ్యసించడం ఎలా సాధ్యమవుతుందని నిలదీశారు. వైద్య కళాశాలలు పునాదుల దశలోనే ఉంటే సీట్లు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. గత తప్పిదాలు సరిచేసి రాష్ట్రంలో 2027 నాటికి వైద్య కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేసి యువతకు ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో పీపీపీ మోడల్‌ను అనుసరిస్తున్నామని స్పష్టం చేశారు.. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నాడని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఫుల్ టైమ్ బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని, పార్ట్ టైమ్‌గా తాడేపల్లికి వచ్చి రాష్ట్రంపై బురద జల్లే జగన్‌కు ఈ రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. లండన్ మందులు మానేసి పిచ్చి ముదిరి మెడికల్ కళాశాలల నిర్మాణంపై జగన్ ఏదేదో మాట్లాడుతున్నాడు. ప్రజలను భయపెట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్ లక్ష్యమని అనిత స్పష్టం చేశారు.

**అన్నీ అబద్ధాలే..**

వాస్తవానికి శంకుస్థాపన రాళ్లు, బోర్డులు తప్ప జగన్ కట్టానని చెబుతున్న 17 మెడికల్ కాలేజీల్లో మరేమీ లేవు. 17 మెడికల్ కాలేజీలు కట్టడానికి అయ్యే రూ.8,500 కోట్లకు ఐదేళ్లలో జగన్ ఖర్చు పెట్టింది కేవలం 1,450 కోట్లు మాత్రమే. జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను చూసి ప్రజలు ఆహా అంటున్నారు అని వైసీపీ నేతలు అనడం హాస్యాస్పదం. మదనపల్లి, మార్కాపురం, బాపట్ల, పాలకొల్లు, నర్సీపట్నం, మచిలీపట్నం, ఏలూరు ఇలా ఎక్కడ చూసినా జగన్ స్థాపించిన మెడికల్ కాలేజీలు అంటే మసిపూసిన మారేడుకాయలే. ఈ కాలేజీల్లో బోర్డును చూసి జనం నిజంగానే ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే వీటన్నింటిలో జగన్ పర్ఫెక్ట్‌గా కట్టింది మాత్రం శిలాఫలకాలే. ఎటువంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయలేదు. పునాదులకే మెడికల్ కాలేజీలను పరిమితం చేశాడు. తరగతి గదులు, ల్యాబ్‌లు, బోధన సిబ్బందులు ఏమీ లేకుండా కేవలం బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తయినట్లు కాదు. అన్ని సదుపాయాలు కల్పించి వైద్య విద్య సీట్లు అందుబాటులోకి తెచ్చినప్పుడే అవి పూర్తయినట్లు. జగన్ హయాంలో కట్టానంటున్న మెడికల్ కాలేజీల పరిశీలనకు 2024 జూన్‌లో వచ్చిన ఎన్ఎంసీ ప్రతినిధులు ఆ కట్టడాలు చూసి ఎంబీబీఎస్ సీట్లు ఇవ్వడానికి నిరాకరించింది. నాడు జగన్ చేసిన పాపానికి నేడు యువతకు వైద్య విద్య దూరం అయ్యిందని మంత్రి అనిత మండిపడ్డారు.

**పీపీపీ అంటే జగన్ ప్రైవేట్ పార్టనర్షిప్ కాదు**

పీపీపీ మోడల్‌ను జగన్ తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాడు. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు ఉలిక్కి పడుతున్నాడో అర్థం కావట్లేదు. పీపీపీ విధానంలో కళాశాల యాజమాన్య హక్కులు మొత్తం ప్రభుత్వానివే. నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివి ప్రైవేట్ భాగస్వామ్యంతో జరుగుతాయి. జీరో ప్రాఫిట్‌తో ప్రైవేట్ సంస్థలు ఈ కళాశాలలను అభివృద్ధి చేస్తాయి. 33 సంవత్సరాల తర్వాత మెడికల్ కాలేజీలు ప్రభుత్వ అధీనంలోకి వస్తాయి. కానీ జగన్ మాత్రం పుకార్ల వ్యాపారం చేస్తున్నాడు. పక్క రాష్ట్రాల్లో ఇదే పీపీపీ విధానంతో మెడికల్ కాలేజీల నిర్మాణం వేగంగా, విజయవంతంగా పూర్తయింది. పక్క రాష్ట్రాలైన కర్ణాటకలో 12, ఉత్తరప్రదేశ్‌లో కూడా 12 మెడికల్ కాలేజ్‌ల నిర్మాణం జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా పీపీపీ ద్వారా మెడికల్ కాలేజీలు విజయవంతం అవుతాయనే భయంతో జగన్ వణుకుతున్నాడు. తన అబద్ధాలు ఎక్కడ బట్టబయలు అవుతాయనేదే ఆయన భయం అని మంత్రి అనిత ఎద్దేవా చేశారు.

## జగన్ రెడ్డికి సవాల్

మేము తెల్ల కోటుకి ప్రాధాన్యతనిస్తే వైసీపీ మాత్రం నల్ల నోటుకి ప్రాధాన్యం ఇస్తోంది. జగన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించి బయటకు మాట్లాడతాడు కానీ గుండెల్లో భయం తప్ప వేరే ఏమీలేదు. 2019-24 మధ్య అమరావతి రాజధాని కాదు అని మూడు ముక్కలుగా చేసి, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసి, ఐదేళ్లు గడిపేసిన సంగతి అప్పుడే మర్చిపోయావా ఎలా? చంద్రబాబు బస్సు యాత్ర కూడా ఆపిన దురహంకారి జగన్.. ఇప్పుడు వైద్య విద్య గురించి మాట్లాడటం సిగ్గుచేటు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌లతో ప్రజలను మోసం చేసే రోజులు ముగిశాయి. ప్రజలు ఇక మోసపోరు. ప్రజా సమస్యలపై పోరాడడానికి జగన్‌కు ధైర్యం లేదు. పనికిమాలిన వారిని పరామర్శించేందుకే రాష్ట్రానికి వచ్చే పర్యాటక రాజకీయ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి. 17 కాలేజీలు నిర్మించానని చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డికి నేను సవాల్ విసురుతున్నా.... నువ్వు నిర్మించానంటున్న ప్రతి మెడికల్ కాలేజీ సందర్శనకు వెళ్దాం రండి. పోలీస్ ప్రొటెక్షన్‌తో నేనే తీసుకువెళ్తాను. నువ్వు సిద్ధమా జగన్‌రెడ్డి? తెల్ల కోటుకి ప్రాధాన్యత ఇచ్చే కూటమి ఉన్నంత వరకు వైద్య రంగం అభివృద్ధి ఆగదు. నల్ల నోటు జగన్‌రెడ్డి ఎంతగా అబద్ధాలు చెప్పినా 2027 నాటికి మెడికల్ కాలేజీలు నిర్మించి యువతకు వైద్య విద్య సీట్లు అందిస్తాం. ఇకనైనా బురద జల్లడం ఆపి అభివృద్ధికి సహకరిస్తే ప్రజలు కొంత వరకైనా క్షమిస్తారని మంత్రి అనిత హితవు పలికారు.

# నేతన్నలకు ఆప్కో బకాయిల చెల్లింపు

- మొదటి విడతగా రూ.2 కోట్లకు పైగా విడుదల
- 7 డివిజన్లలో 84 సొసైటీల బ్యాంకు ఖాతాల్లో జమ
- త్వరలో మిగిలిన బకాయిలూ చెల్లిస్తాం : మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతన్నలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటుంది. తాజాగా చేనేతలకు మరో శుభవార్త చెప్పింది. ఆప్కో నుండి నేతన్నలకు రావాల్సిన బకాయిల్లో 20శాతం మేర తక్షణం చెల్లించాలని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు రూ.2,00,32,615.41లను ఆప్కో అధికారులు శుక్రవారం విడుదల చేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించింది. నూతన టెక్స్‌టైల్స్ పాలసీ తీసుకొచ్చింది. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాలు పెంచేలా జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో చేనేత బజార్లు నిర్వహిస్తోంది. టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకుంది. 93 వేల చేనేత కుటుంబాలుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 11,488 మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తోంది. 50 ఏళ్ల నిండిన 92,724 మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కోకు వస్త్రాలు విక్రయించే నేతన్నలకు అయిదు శాతం జీఎస్టీ మినహాయిస్తోంది. ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా రెడీమేడ్ దుస్తుల తయారీలో శిక్షణిస్తూ, ఉత్పత్తులను ఆప్కో, ఈ కామర్స్ ద్వారా విక్రయాలు చేస్తోంది. కేవలం 15 నెలల కాలంలో నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా, గౌరవప్రదమైన జీవనం సాగించేలా కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.

### రూ.2 కోట్లకుపైగా బకాయిల చెల్లింపు

రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి కార్యక్రమాలు చేపడుతూనే, ఆప్కో ద్వారా బకాయిలు కూడా చెల్లించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 84 చేనేత సొసైటీల నుంచి ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేస్తుంటుంది. నేతన్నల నుంచి కొనుగోలు చేసే వస్త్రాలను ఆప్కో షోరూమ్‌లు, ఈ కామర్స్ ద్వారా విక్రయాలు చేస్తోంది. నేతన్నల నుంచి కొనుగోలు చేసిన వస్త్రాలకు సంబంధించి బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బకాయిల విడుదలకు మంత్రి సవిత ఆదేశాలు జారీచేశారు. తక్షణమే ఆప్కో ద్వారా నేతన్నలకు పడిన బకాయిలను చెల్లించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. మంత్రి ఆదేశాలకనుగుణంగా మొదటి విడతగా ఆప్కో అధికారులు రూ.2,00,32,615.41లను శుక్రవారం విడుదల చేశారు. ఈ నిధులు ఆయా చేనేత సొసైటీల ఖాతాల్లో జమకానున్నాయి.

### మొదటి విడత బకాయిల చెల్లింపులు ఇలా...

రాష్ట్రంలో ఏడు డివిజన్లలో 84 సొసైటీలు ఉన్నాయి. ఆ సొసైటీలకు మొదటి విడతగా రూ.2,00,32,615.41ల బకాయిలు చెల్లించారు. శ్రీకాకుళం డివిజన్లలో ఉన్న నాలుగు సొసైటీలకు రూ.7,57,142లు, విజయనగరం డివిజన్లలో ఉన్న ఏడు సొసైటీలకు రూ.3,44,007ల బకాయిలు విడుదల చేశారు. రాజమండ్రి డివిజన్లో 27 సొసైటీలకు రూ.61,07,690లు, విజయవాడ డివిజన్లో ఉన్న 21 సొసైటీలకు రూ.48,29,780లు చెల్లించారు. తిరుపతి డివిజన్లో ఉన్న 17 సొసైటీలకు రూ.36,64,628లు, కడప డివిజన్లో ఉన్న 5 డివిజన్లకు రూ.40,30,894లు బకాయిలు విడుదల చేశారు. కర్నూలు డివిజన్ లో ఉన్న ఏడు సొసైటీలకు రూ.2,98,472ల మొదటి విడత బకాయిలు చెల్లించారు.

### ఆప్కో బకాయిలన్నీ చెల్లిస్తాం

దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి గౌరవ ప్రదమైన జీవనమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. చేనేతల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నాం. ఆప్కో ద్వారా కొనుగోలు చేసే చేనేత వస్త్రాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. బకాయిలను సైతం తక్షణమే చెల్లించాలని ఆదేశించాను. మొదటి విడతగా నేతన్నలకు ఆప్కో రూ.2 కోట్లకు పైగా బకాయిలు చెల్లిస్తున్నాం. త్వరలోనే మిగిలిన బకాయిలు కూడా చెల్లిస్తామని తెలిపారు.

---

# సరిపడా యూరియా నిల్వలు



- రైతులు ఆందోళన చెందొద్దు
- కృత్రిమ కొరత సృష్టిస్తే సహించం
- అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు
- అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం
- వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కొరత లేకుండా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి, తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరుకు చేరుకుంటుందన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం గురువారం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో ఖరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికీ లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చొరవ ఫలితమే ఈ కేటాయింపు అని అన్నారు. వైసీపీ హయాంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉండేదన్నారు. రైతు సంక్షేమాన్ని మరిచారని మండిపడ్డారు. రైతు కష్టాన్ని అర్థం చేసుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. కేంద్రం సహకారానికి రాష్ట్ర ప్రజల తరపున మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజకీయ లబ్ధికోసం ఆలయాలపై కుట్రలు

- టీటీడీపై వైసీపీ అసత్య ప్రచారాలకు అంతులేదు
- ఉనికి కోసమే భూమన చిల్లర మాటలు
- జగన్ హయాంలో దేవాదాయ ఆస్తులు దోచేసే యత్నం
- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



అమరావతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంపై వైసీపీ నిరంతరం అసత్య ప్రచారాలు చేస్తోందని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ముఠా ఆలయాల పవిత్రతను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. చంద్రగ్రహణం సమయంలో ఆలయ మహా ద్వారానికి తాళం వేయడం ఆనవాయితీ అని, అయితే ఈ సందర్భాన్ని వైసీపీ దుష్ప్రచారానికి వాడుకుంటోందని బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. చంద్రగ్రహణం సందర్భం కొంతమంది విలేకరులు సరదాగా తాళం వేస్తున్నట్లు ఫోటోలు తీశారు. వీరిలో సాక్షి రిపోర్టర్ ప్రసాద్ కూడా ఉన్నాడు. కానీ భూమన కరుణాకర్‌రెడ్డికి టీవీ5 విలేఖరి మాత్రమే కనిపించాడు. సరదాగా తీసిన ఫోటోలను చూపించి టీటీడీని భ్రష్టుపట్టించినట్లు చిత్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని బుచ్చి రాంప్రసాద్ తప్పుబట్టారు.

### ప్రజలు ఛీ అంటున్నా..

కరుణాకర్‌రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు నిబంధనలకు విరుద్ధంగా స్వామి వారి ఏకాంత సేవలో బయటి వ్యక్తులతో పాల్గొని తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. తిరుపతిలో కొండపై నల్లరాయి ఉందని, దాన్ని పాత చెప్పుతో కొడితే ఏమవుతుందని ఆర్ఎస్‌యూలో ఉన్నప్పుడు భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదని గుర్తుచేశారు. వైసీపీ ఐదేళ్లపాలనలో ఆలయాలకు రక్షణ లేకుండా పోయిందని, అధికారం కోల్పోయిన తర్వాతకూడా కొత్త కుట్రలతో దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. జరగని సంఘటనలను జరిగినట్టు, లేని అవమానాలను ఉన్నట్టు చూపించి సోషల్‌మీడియాలో విషప్రచారం చేస్తున్నారు. ఇది ఆలయాలపై దాడి మాత్రమేకాదు,కోట్లాది భక్తుల విశ్వాసంపై దాడి అని అన్నారు. శ్రీవారి ప్రసాదాల కల్తీ విషయంలో వైసీపీకి టీటీడీ పవిత్రత గుర్తుకు రాలేదని, అసత్య ఆరోపణలతో పార్టీని బతికించుకోవడానికి జగన్ ఆరాట పడుతున్నారని విమర్శించారు. ప్రజలు 'ఛీ' అంటున్నా జగన్ దులుపుకుని వెళుతున్నట్లు కనిపిస్తోందని బుచ్చి రాంప్రసాద్ ఎద్దేవా చేశారు.

### ఉనికి కోసమే..

భూమన కరుణాకర్‌రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడానికి తిరుమలపై, పాలక మండలిపై బురద జల్లుతున్నాడు. అతని జీవితం మొత్తం అబద్ధాలు,కుట్రలు,దోపిడీలతో నిండిపోయింది అని ఆరోపించారు. 2020లో వైసీపీ ప్రభుత్వం ముంతాజ్ హోటల్‌కు స్థలం కేటాయించగా, కూటమి ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని తెలిపారు. దర్శన టికెట్లపై అనృమత ప్రచారం, అవినీతి, వేదపాఠశాలల్లో అనర్హులకు ఉద్యోగాల కేటాయింపు ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం అడ్డుకుందని చెప్పారు. 2019 ఎన్నికల ముందు పింక్ డైమండ్ పోయిందని వైసీపీ వాళ్లు నానా యాగీ చేశారు. శ్రీవారికి మైసూరు మహారాజు బహూకరించింది పింక్ డైమండ్ కాదని, కేవలం కెంపు మాత్రమేనని ఏఎస్ఐ స్పష్టం చేసింది. దీనిపై జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని బుచ్చి రాంప్రసాద్ డిమాండ్ చేశారు.

### ప్రజలు తగిన శాస్తి చేస్తారు

సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 700 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా నది నీటిని కుప్పానికి తీసుకొచ్చి, 'ఎర్ర సముద్రం' చెరువును నింపి రైతుల పొలాలకు సరఫరా చేశామని తెలిపారు. కానీ, జగన్ హయాంలో ట్యాంకుల్లో నిల్వ ఉన్న నీటిని విడుదలచేసి ఫేక్ ప్రచారం చేశారని ఆరోపించారు. మెడికల్ కాలేజీల విషయంలోనూ వైసీపీ అసత్యాలు చెబుతోందని, ఒక్క కాలేజీ కూడా పూర్తికాలేదని చెప్పారు. లేని కాలేజీలను ఉన్నట్లు చూపిస్తున్న వైసీపీ నేతల ప్రహసనాలకు ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు ఇంటిపై గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌తో దాడి చేసిన జోగి రమేష్‌కి మంత్రి పదవి ఇచ్చింది వైసీపీ అని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఆలయాలు, ఆలయ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని గుర్తుచేశారు. గత దేవాదాయశాఖ మంత్రిగా వెల్లంపల్లి శ్రీనివాస్ చేసిన అవినీతి, దుర్గమ్మ ఆలయంలో వెండి సింహాల దొంగతనం, రామతీర్థంలో అపచారాలు వంటి సంఘటనలను గుర్తుచేశారు. మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్‌గా ఉన్న అశోక గజపతి రాజుకు వ్యతిరేకంగా కుట్రచేసి వేలాది కోట్ల రూపాయల ఆస్తులను దోచేందుకు అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ కుట్ర చేసిందని, కోర్టు జోక్యంతో ఆస్తులకు రక్షణ లభించిందన్నారు.వైసీపీ ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలని, రాజకీయాల కోసం బురదజల్లే కార్యక్రమాలకు ఆపకపోతే ప్రజలు వైసీపీ ముఠాకి తగిన శాస్తి చేస్తారని బుచ్చి రాంప్రసాద్ హెచ్చరించారు.

# రాష్ట్రానికి పట్టిన చీడపురుగు జగన్

- నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి కోసం మంత్రి లోకేష్ కృషి అభినందనీయం
- తెలుగువారికి ఏ కష్టమొచ్చినా టీడీపీ ముందుంటుంది
- సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ విజయవంతంతో కొత్త కుట్రలకు తెరలేపిన జగన్
- టెండర్లు రద్దు చేస్తాం, కూలగొడతామనడం పైశాచికత్వానికి పరాకాష్ట
- రైతులకు అవసరం మేరకు ఎరువుల సరఫరా
- ప్రభుత్వంపై తప్పుడు విమర్శలను తిప్పికొట్టిన మంత్రి కొల్లు రవీంద్ర




విజయవాడ (చైతన్యరథం): జగన్ రెడ్డి లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో ఉండేందుకు కనీస అర్హత కూడా లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మేము అధికారంలోకి వస్తే టెండర్లు రద్దు చేస్తాం. పెట్టుబడుల్ని తరిమేస్తాం. కూల్చేస్తామని జగన్ రెడ్డి బెదిరించడం అత్యంత హేయం అన్నారు. ఇలాంటి విధ్వంసకర మనస్తత్వం కలిగిన వ్యక్తికి ప్రజా క్షేత్రంలో ఉండే అర్హత లేదన్నారు. జగన్ రెడ్డి నిర్వాకం కారణంగానే అమరావతి, పోలవరం పనులు పడకేశాయన్నారు. ఇప్పుడు వాటి వ్యయం పెరిగి రాష్ట్రానికి భారంగా మారిందన్నారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ సూపర్ డూపర్ హిట్ కావటంతో తట్టుకోలేక కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.

**తెలుగువారికి ఏ కష్టమొచ్చినా..**

భారత ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసిన సి.పి.రాధాకృష్ణన్‌కి మంత్రి రవీంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల కారణంగా అక్కడ చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అభినందనీయమన్నారు. దిక్కుతోచని స్థితిలో చిక్కుకున్నవారికి భరోసానిస్తూ స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలన్నీ ఫలించాయి. సుమారు 215 మంది తెలుగువారు ఇళ్లకు చేరుకున్నారు.

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'సూపర్ సిక్స్– సూపర్ హిట్' కార్యక్రమాన్ని పక్కన పెట్టి ప్రజలే తనకు ముఖ్యమని లోకేష్ కదిలిన విధానం హర్షణీయం. ప్రజల కోసం ఇంతగా తపించిన మంత్రి నారా లోకేష్, ఆయన టీం మొత్తానికి మంత్రి రవీంద్ర హృదయపూర్వక ధన్యవాదాలు. తెలుగు వారి సంక్షేమమే తెలుగుదేశం పార్టీకి ముఖ్యమని ఇప్పటికే ఎన్నో సార్లు నిరూపించాం. గతంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేయించి స్వస్థలాలకు రప్పించాం. ఒడిశా తుపాను సమయంలో నిరూపించాం. గతంలో హుదూద్, తిత్లీ తుపాన్ల సమయంలో క్షేత్రస్థాయిలో చంద్రబాబు పనితీరును ప్రజలంతా కళ్లారా చూశారు. ఆపదలో ఉన్న తెలుగువారిని ఆదుకోవడంతో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తాజా ఘటనతో మరోసారి నిరూపించామని మంత్రి రవీంద్ర అన్నారు.

**ప్రజలు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డికి నచ్చదు**

కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఏడాది కాలంలోనే అమలు చేశాం. ప్రజలు సంతోషంగా ఉండడం నచ్చక.. కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు. పరదాలు అడ్డు పెట్టుకుని, బారికేడ్లు కట్టుకుని నాడు జగన్ రెడ్డి తిరిగితే.. చంద్రబాబు, కూటమి నాయకులు ప్రజల మధ్యన తిరుగుతున్నారు. కూటమి గురించి మాట్లాడే కనీస అర్హత కూడా జగన్ రెడ్డికి లేదు.

ఎరువుల పేరుతో రైతుల్లో భయాందోళనలు రేకెత్తించేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. గతేడాది సెప్టెంబర్‌లో 5.06 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగిస్తే.. ఈ సంవత్సరం ఇప్పటికే 6.12 లక్షల మెట్రిక్ టన్నులు పంపిణీ చేశాం. మరో 80వేల మెట్రిక్ టన్నులు అవసరమని, ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయన్నారు. సాగుకు ముందే రైతులకు ఎరువులు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. జగన్ రెడ్డికి, వారి బులుగు బ్యాచ్ మొత్తానికి ప్రతి విషయంలో రాజకీయం చేయడం తప్ప ఇంకేమీ తెలియదు. ఇంతకుముందు కూడా మామిడి, మిర్చి, పొగాకు రైతుల నుండి పంట మొత్తాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని మంత్రి రవీంద్ర గుర్తు చేశారు.

**ప్రజలు తిరగబడి కొడతారు**

సంక్షేమ పథకాలన్నీ హామీ మేరకు అమలు చేశాం. పెన్షన్ల పెంపు, ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లాంటి పథకాలన్నీ అమలు చేశాం. దసరా నాటికి ఆటో సోదరులకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందించబోతున్నాం. మహిళలను ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలు రచిస్తున్నాం. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాం. 16,800 మందికి ఉపాధ్యాయ పోస్టులు కల్పించాం. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఐటీ, పర్యాటక రంగాల్లో ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు తిరగబడి కొడతారని గుర్తుంచుకోవాలని మంత్రి రవీంద్ర హెచ్చరించారు.

**పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలు అభివృద్ధి**

మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తుంటే దాన్ని అమ్మేస్తున్నారంటూ వైసీపీ నేతలు నీచమైన రాజకీయానికి తెరలేపారు. రాష్ట్రంలో 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదే. 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశానని చెబుతున్న జగన్ రెడ్డి.. అవి ఎక్కడున్నాయో చూపించడానికి సిద్ధమా? ఒక్క కాలేజీని కూడా పూర్తి చేయకుండా.. అంతా చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు. మచిలీపట్నం మెడికల్ కాలేజీని ఐదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలి. కనీసం పునాదులు కూడా లేని మెడికల్ కాలేజీలను పూర్తి చేశానని చెప్పుకోవడానికి జగన్ రెడ్డి, వైసీపీ బ్యాచ్ సిగ్గుపడాలి.

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేసి.. అక్కడ పేదలకు నాణ్యమైన వైద్య విద్య, ఉచిత వైద్యం అందించడం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. మెడికల్ కాలేజీలను అడ్డం పెట్టుకుని రూ.6000 కోట్లు అప్పులు చేసి కాలేజీ పనుల్ని గాలికొదిలేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. సేవా భావంతో ముందుకు వచ్చే వారికే ఈ పనులు అప్పగించేలా ఆలోచన చేస్తుంటే విమర్శలు చేయడానికి బుద్ధి ఉందా అని మంత్రి రవీంద్ర అని నిలదీశారు.

గతంలో పీజీ సీట్లను దూరం చేసింది, పీజీ సీట్ల పేరుతో నిధులు దారి మళ్లించిన హీనమైన చరిత్ర జగన్ రెడ్డిదే. రెచ్చగొట్టాలనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని గుర్తుంచుకోవాలి. చంద్రబాబును నూతిలో తోయాలని మాట్లాడుతున్న జగన్ రెడ్డికి చెబుతున్నా.. ప్రజలు ఇప్పటికే వైసీపీని గోతిలో పడేసి పూడ్చిపెట్టారు. ఇలాంటి నీచమైన ఆలోచనలు చేస్తే మరింత కఠినమైన చర్యలు తప్పవని మంత్రి రవీంద్ర హెచ్చరించారు.

**దేవాలయ ఆస్తులపై నీచ రాజకీయం**

మచిలీపట్నంలోని గొడుగుపేట వెంకటేశ్వర స్వామివారి భూముల్ని ప్రభుత్వం అన్యాక్రాంతం చేస్తోందని వైసీపీ నేతల వ్యాఖ్యలు సిగ్గుచేటు. విజయవాడ ఫెస్ట్ కోసం దేవాలయ భూములను 40రోజులు వాడుకుంటామని, అందుకు సొమ్ము చెల్లిస్తామని ముందుకొచ్చారు. దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోనే జరిగిన ఒప్పందంపైనా బురద జల్లేలా వ్యాఖ్యానించడం దుర్మార్గం. చెప్పే వినరు.. గిల్లితే ఏడుస్తారు అనేలా వైసీపీ నేతల వైఖరి ఉంది. పవన్ కల్యాణ్ గురించి తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిని అడ్డుకోవాల్సింది పోయి.. వారి అభిమానులు తిరగబడితే ఏదో జరిగిపోతోందని రాద్ధాంతం చేస్తున్నారు.

గతంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై రౌడీలతో దాడి చేయించి బీపీ పెరిగి చేశారన్నారు. కూటమి నాయకులంతా సంయమనంతో ఉండడం వల్లే వైసీపీ నేతలు ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు. ప్రజలు ఛీత్కరించినా వైసీపీ నేతలకు ఇంకా సిగ్గు రాలేదు. గతంలో అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ పేరుతో మద్యం డిపోలను తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్ల వరకు జగన్ రెడ్డి అప్పులు తెచ్చాడు. నాటి పాపాల ఫలితంగానే నేడు ఎక్సైజ్ శాఖ ఇబ్బందులు ఎదుర్కొంటోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# ఇది కార్మిక, కర్షక అనుకూల ప్రభుత్వం

- ఆటో డ్రైవర్లకు రూ.15 వేల సాయం హర్షణీయం
- కూటమి ప్రభుత్వానికి వారి తరపున ధన్యవాదాలు
- ఫ్రస్టేషన్‌లో జగన్‌రెడ్డి పిచ్చి ప్రేలాపనలు
- పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్ సోదరుల కోసం మనసున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సాయం ప్రకటించడం సంతోషంగా ఉందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్మిక, కర్షక అనుకూల ప్రభుత్వం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆటో డ్రైవర్ల తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గత వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేల ఇస్తే రూ.20 వేలు లాక్కున్నారు. రూ.10 వేలు వచ్చాయనే లోపే పోలీసుల రూపంలో అధిక ఫైన్లు విధించి ఆటో డ్రైవర్లను పీడించారు. నేడు కూటమి ప్రభుత్వం రూ.1,400 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఉన్న గుంతల రహదారులను బాగు చేసింది. గుంతలు ప్రభుత్వ సమర్థవంతమైన పాలన చూసి తట్టుకోలేక జగన్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో పిచ్చివాడిలా మాట్లాడుతున్నాడు. ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడం తప్పా? ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇవ్వొద్దని జగన్ అంటున్నాడు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. 15 నెలల పాలనలోనే ఇచ్చిన హామీలను అమలు చేశాం. ఉదయం కోడి కూతకంటే ముందే పెన్షన్లు అందజేస్తున్నాం. గతంలో అమ్మఒడి ఒక బిడ్డకి... మిగిలిన బిడ్డలకు కంటతడి ఉండేది. నేడు తల్లికి వందనం పథకం పిల్లలందరికీ వర్తింపజేస్తున్నాం. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు పున: ప్రారంభించాం. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నాం. రాష్ట్ర మహిళలు సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే ఐదున్నర కోట్ల మంది పేద, మధ్య తరగతి మహిళలు, విద్యార్థినులు ఉచిత బస్సు పథకం ద్వారా ప్రయాణం సాగించారు. వీటిని తప్పు అని జగన్ అంటున్నాడు. పేదలకు ఉపయోగపడే పథకాలకు రాక్షసుడిలా జగన్ అడ్డుపడుతున్నాడు. అన్నదాతను ఆదుకుంటున్నాం. నీటి సంఘాలను నియమించి రైతులను భాగస్వామ్యం చేసి కాలువల పునరుద్ధరణ చేశాం. అన్నదాత సుఖీభవ పథకం విజయవంతంగా అమలు చేశాం. క్రమశిక్షణ, పట్టుదలకు పెట్టింది పేరు మంత్రి నారా లోకేష్. నేపాల్‌లో తెలుగు వారు చిక్కుకుపోతే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ముందుగానే స్పందించి తెలుగు వారిని రాష్ట్రానికి క్షేమంగా తీసుకొచ్చారు. దేశం మొత్తం నారా లోకేష్ సేవలను ప్రశంసిస్తున్నారు. పీ4 ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణానికి సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇవన్నీ తప్పని మాట్లాడే పరిస్థితికి జగన్ రెడ్డి వచ్చాడు. జగన్ రెడ్డికి పిచ్చిపట్టి ఫ్రస్టేషన్‌లో ఏదేదో మాట్లాడుతున్నాడని ఎమ్మెల్యే కుమార్ రాజా ధ్వజమెత్తారు.

# డయేరియా ప్రబలిన ప్రాంతంలో మంత్రి నారాయణ పరిశీలన



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరంలో డయేరియా ప్రబలిన న్యూ రాజరాజేశ్వరి పేటలో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు మంత్రి నారాయణ క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం కార్పొరేషన్ నీటి సరఫరా పైప్ లైన్ లను ఆయన పరిశీలించారు. డయేరియా కేసులు ఎక్కువగా నమోదైన మూడు వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. డయేరియా నుంచి కోలుకుని ఇంటికి చేరుకున్నవారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాను కార్పొరేషన్ ఇప్పటికే ఆపివేయగా.. సమస్యకు గల అసలు కారణం తెలుసుకోడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. కార్పొరేషన్ వాటర్, స్థానిక బోర్ వాటర్ శాంపిల్స్ నివేదికలు వచ్చిన తర్వాత దీనిపై మరింత స్పష్టత వస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. నగరంలో కొత్తగా కేసులు నమోదు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, మంత్రి సత్యకుమార్‌తో కలిసి డయేరియాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక మెడికల్ క్యాంప్ లో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించారు. మెడికల్ క్యాంప్‌లో వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు.

చైతన్యరథం

# అందరికీ మెరుగైన విద్య, వైద్యం ప్రభుత్వ లక్ష్యం

- పీ4లో మరింత మంది భాగస్వాములు కావాలి
- కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ రాష్ట్ర చరిత్రలో మైలురాయి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి
- 218 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు... 205 మందికి ఉచితంగా సైకిళ్లు పంపిణీ



అద్దంకి (చైతన్యరథం): రానున్న సంక్రాంతి పండుగ నాటికి అద్దంకి నియోజకవర్గంలోని ప్రతీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు బాపట్ల జిల్లా జే. పంగలూరు మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు 205 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి అందించారు. మేఘా కంపెనీతో పాటు నెదర్లాండ్స్‌కు చెందిన మోర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో పీ4 పథకంలో భాగంగా ఈ సైకిళ్లను విద్యార్థులకు ఉచితంగా అందించామని మంత్రి పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులతో పాటు అవకాశం ఉన్నవారందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సైకిళ్ల పంపిణీ అనంతరం పాఠశాల విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు.

పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ వచ్చే సంక్రాంతి నాటికి ఉచితంగా సైకిళ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కొన్ని మండలాల్లోని పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీని పూర్తి చేశామని, మిగిలిన వారికి కూడా రాబోయే నాలుగు నెలల్లో ఉచితంగా సైకిళ్లను అందిస్తామని తెలిపారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన యూనిఫార్‌లు, పుస్తకాలు అందించామన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

విద్యార్థులు ఎవరూ సరైన రవాణా సౌకర్యాలు లేక చదువుకు దూరం కాకూడదనే అందరికీ సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని వెల్లడించారు. సైకిళ్లపై పాఠశాలలకు వచ్చేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రయాణ జాగ్రత్తలు చెప్పాలని సూచించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

అనంతరం అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. 218 మంది లబ్ధిదారులకు రూ.1,18,43,916 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటితో పాటు తొమ్మిది లక్షల రూపాయిల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ల (ఎల్ఓసీ)ను ఐదుగురు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ విధానం రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్కువ మంది పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతోనే కొత్త హెల్త్ పాలసీని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థమయినా., ప్రజా సంక్షేమం కోసమే సూపర్ 6 పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశాలు జారీ చేశారు.

# పర్యాటక గమ్యస్థానంగా తిరుపతి

- యాంకర్ హబ్‌గా అభివృద్ధి
- 10,000 హోమ్ స్టేలు లక్ష్యం
- పెట్టుబడులతో ముందుకు రండి
- రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్




తిరుపతి (చైతన్యరథం): తిరుపతిని యాంకర్ హబ్‌గా చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా శుక్రవారం తిరుపతిలోని తాజ్ హోటల్ లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన రీజనల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్రంలో జరుగుతున్న పర్యాటక రంగ అభివృద్ధి, పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక భూ కేటాయింపుల విధానం, పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని, పర్యాటకంగా తిరుపతిలో ఉన్న అవకాశాలను వివరించారు. అదే విధంగా కొత్త పెట్టుడుల ప్రతిపాదన, తిరుపతిని మీటింగ్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ (మైస్-ఎంఐసీఈ) గమ్యస్థానంగా ప్రోత్సహించడం, కారవాన్ టూరిజం, హౌస్ బోట్లు, హోమ్ స్టే, అడ్వెంచర్ టూరిజం, ఎక్స్ పీరియన్స్ సెంటర్స్‌తో టూర్ ప్యాకేజీల అనుసంధానం, టూరిజం కొత్త పాలసీపై మంత్రి దుర్గేష్‌తో పాటు పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఇన్వెస్టర్స్‌తో, హోమ్ స్టే ఆపరేటర్స్‌తో మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. పర్యాటక రంగ ఉన్నతాధికారులు, ఇతర అధికారుల పనితీరును మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. పెట్టుబడిదారులకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు టూరిజం టీమ్ నిత్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఏడాది కాలంలోనే దాదాపు రూ.12,000 కోట్లు పర్యాటక పెట్టుబడులు సాధించామంటే ఇన్వెస్టర్లలో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ అభివృద్ధిలో భాగంగా పర్యాటక రంగంలో పెట్టుబడులతో రావాలని ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు.

### టూరిజం సర్క్యూట్ ఏర్పాటు..

రాయలసీమ ప్రాంతంలో టెంపుల్ టూరిజంకు ప్రఖ్యాతి గాంచిన తిరుపతి లాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించి ప్రసంగించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడలో ఈ తరహా రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లు నిర్వహించి స్థానికంగా పర్యాటక రంగంలో ఉన్న అవకాశాలను వెల్లడించామన్నారు. తద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులకు ఆహ్వానించామన్నారు. ఇప్పటికే కొన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు. రాయలసీమలో ప్రత్యేకించి తిరుపతిలో టెంపుల్ టూరిజంతో పాటు స్థానికంగా ఉన్న ప్రకృతి సౌందర్య ప్రాంతాలను, వాటర్ ఫాల్స్, టైగర్ రిజర్వ్, పర్యాటకులను ఆకర్షిస్తోన్న వివిధ పర్యాటక ప్రదేశాలను, పురాతన కట్టడాలు, చారిత్రాత్మక కోటలకు విస్తృత ప్రచారం కల్పించి మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేగాక వీటన్నింటిని కలిపి టూరిజం సర్క్యూట్‌గా చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. అందులో భాగంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విశాఖపట్టణం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలో యాంకర్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. పీపీపీ విధానంలో చేపట్టే పర్యాటక అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఒకరోజు తిరుపతి దర్శనానికి వచ్చే భక్తుడు.. యాత్రికుడుగా మారి రెండు మూడు రోజులు ఇక్కడే ఉండి సమీపంలోని ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అందులో భాగంగా చంద్రగిరి పోర్ట్, శ్రీ వెంకటేశ్వర జువాలాజికల్ పార్క్, తలకోన జలపాతం, ఫ్లెమింగో ఫెస్టివల్ జరిగిన సూళ్లూరుపేట, నేలపట్టులోని పక్షుల విహార కేంద్రాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా పర్యాటక పురోగతితో పాటు ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. స్థానిక పర్యాటకులతో పాటు ఇతర ప్రాంత పర్యాటకులను ఆకర్షించే అంశంపై దృష్టిసారించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పర్యాటక రంగం కుంటుపడటంతో ఏపీ నుండి ఇతర ప్రాంతాలకు పర్యాటకులు వెళ్లేవారని, కూటమి ప్రభుత్వంలో ఇతర ప్రాంతాల నుండి పర్యాటకులు రాష్ట్రానికి వచ్చేలా చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో పర్యాటకుల వసతికి అవసరమైన స్టార్ హోటళ్లు, రిసార్ట్ లు, కాటేజీల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

### వ్యూహాత్మక పర్యాటక ప్రదేశంగా తిరుపతి

తిరుపతిని వ్యూహాత్మక పర్యాటక ప్రదేశంగా ప్రభుత్వం భావిస్తుందన్నారు. తిరుపతి నుండి సమీప ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు పర్యాటక పెట్టుబడిదారులను ఆహ్వానించామన్నారు. అందులో భాగంగా స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ద్వారా రూ.3482 కోట్ల విలువైన హాస్పిటాలిటీ ప్రాజెక్టులకు కేబినెట్‌లో ఆమోదం లభించిందన్నారు. తద్వారా హోటళ్లలో 2698 రూమ్‌లు ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. అంతేగాక దాదాపు 11,645 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఇప్పటిదాకా రాష్ట్ర పర్యాటక రంగంలో రూ.10,280 కోట్ల పర్యాటక పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 1466 రూమ్‌లు ఏర్పాటు కానున్నాయన్నారు. వీటన్నింటిని గ్రౌండింగ్ చేస్తున్నామన్నారు. తిరుపతి సమీపంలో అట్ మోస్పియర్, నోవాటెల్, మారియట్, ఒబెరాయ్, లెమన్ ట్రీ, మహేంద్ర తదితర సంస్థలు రిసార్ట్స్, హోటళ్లు నిర్మించేందుకు ఎంఓయూలు చేసుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. దుబాయ్ తరహాలో మీటింగ్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ (మైస్) టూరిజంను అభివృద్ధి చేస్తున్నామన్నారు. తిరుపతిలో డెస్టినేషన్ వెడ్డింగ్‌లు సైతం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. టీటీడీతో కలిసి పర్యాటకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టగలిగితే డెస్టినేషన్ వెడ్డింగ్‌కు అవసరమైన కళ్యాణ మండపాలు, సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నామన్నారు.

### క్యారవాన్ టూరిజానికి స్పందన

సీఎం చంద్రబాబునాయుడు చెబుతున్నట్లుగా క్యారవాన్ టూరిజంకు విశేష స్పందన వస్తోందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీలో క్యారవాన్ టూరిజం ఏర్పాటు చేయనున్నామన్నారు. తద్వారా పర్యాటకులకు వసతి సౌకర్యం కలుగుతుందన్నారు. రాయలసీమలోని శేషాచలం అడవుల్లో అడ్వెంచర్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్, ట్రెక్కింగ్, తదితర ప్రక్రియను ప్రవేశపెడితే బాగుంటుందని ఆలోచిస్తున్నామన్నారు. ఎర్రచందనం లభిస్తున్న ఈ ప్రాంతంలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా తర్వాత అత్యధిక అడవులున్న ప్రాంతంగా పేరుగాంచిన తిరుపతి అటవీ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. అటవీ శాఖతో ఈ విషయమై సమన్వయం చేసుకుంటామన్నారు. పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ఇబ్బందులు లేకుండా పర్యాటక, అటవీ, దేవాదాయ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకునేలా సీఎం చంద్రబాబునాయుడు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు.

### హోమ్ స్టేల కోసం పోర్టల్

రాష్ట్రంలో 10,000 హోమ్ స్టేలు తీసుకొచ్చేందుకు హోమ్ స్టే పాలసీని తదుపరి కేబినెట్‌లో ఆమోదింపజేస్తామన్నారు. పాలసీ మేరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కేబినెట్‌లో ఆమోదం పొందిన అనంతరం పోర్టల్‌ను రూపొందిస్తామన్నారు. కోనసీమలో మండువా లోగిళ్లలో ఉండేందుకు పర్యాటకులు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. అదే తరహాలో తిరుపతిలో పాతకాలం నాటి ఇళ్లలో, పురాతన కట్టడాలలో హోమ్ స్టేలు ఏర్పాటు చేస్తామన్నారు. విదేశీ పర్యాటకులు హోమ్ స్టే లలో ఉండేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తారని తెలిపారు. స్పష్టమైనప్రతిపాదనలతో, ఆలోచనతో పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ముందుకు వచ్చే ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అవసరమైన భూమి, రాయితీలు, ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు త్వరితగతిన జారీ చేస్తామన్నారు. ఇన్వెస్టర్లపై భారం పడకుండా తక్కువ ఖర్చయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పర్యాటక రంగం కుంటుపడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక పెట్టుబడులు శూన్యమన్నారు. రుషికొండను మాత్రం రాజప్రాసాదంగా తీర్చిదిద్దారని విమర్శించారు.

ఈ సమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట,జిల్లా అధికార యంత్రాంగం, నరసింహ యాదవ్, సుగుణమ్మ,డా.పసుపులేటి హరిప్రసాద్, టూర్ ఆపరేటర్స్ అసోయేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, సీఐఐ దామోదర నాయుడు, ఔత్సాహిక ఇన్వెస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన రహదారుల కల్పనే లక్ష్యం

## - ఆర్ అండ్ బీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తం 45,433 కి.మీ రహదారులు ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో ఉండగా.. అందులో దాదాపు 31,854 కి.మీ రహదారులకు మరమ్మతులు చేయాల్సి అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మరమ్మతులు చేపట్టాల్సి ఉన్న రోడ్లకు సంబంధించి.. ఇప్పటికే ఎన్‌డీబీ, సీఆర్‌ఎఫ్ ప్లాన్ కింద రద్దు చేసిన రహదారులు.. మరమ్మతులకు అవకాశం లేకుండా దెబ్బతిన్న సీ కేటగిరీ కింద రహదారులు కలిపి మొత్తంగా 6,333 కి.మీ రోడ్లు ఉన్నాయన్నారు. ఇవిపోగా మరమ్మతులు చేయాల్సిన్న రహదారులు 25,521 కి.మీ మేరకు ఉన్నాయి. ఇందులో ప్రస్తుతం తీవ్రంగా దెబ్బతిని తక్షణం మరమ్మతులు చేయాల్సిన 5950



కి.మీ రహదారులకు సంబంధించి వివిధ డివిజన్ల నుంచి రూ.620 కోట్ల ప్రతిపాదనలు వచ్చాయన్నారు. రూ.500 కోట్లతో మరమ్మతులు పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేశాం. మిగిలిన 19,571 కి.మీ రహదారులను వార్షిక మెయింటెనెన్స్‌కింద అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రస్తుతం వార్షిక మెయింటెన్స్ క్రింద 878 ప్రతిపాదనలతో రూ. 167 కోట్లతో రహదారుల నిర్వహణ పనులు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సాగుతున్నాయి. అదే సమయంలో అడిషనల్ ప్లాన్ (1) కింద ప్రతిపాదించిన రూ.1000 కోట్లతో 772 కి.మీ మేర స్టేట్ హైవేలు, 1332 కి.మీ మేర జిల్లా ప్రధాన రహదారులు.. మొత్తంగా 2104 కి.మీ రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదన ఆర్థిక శాఖ వద్ద ఉంది... అదనంగా మరో అడిషనల్ ప్లాన్ ద్వారా వార్షికంగా 4,229 కి.మీ రహదారులను రూ. 2000 కోట్లతో పునరుద్ధరణ చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఇక తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్లాన్‌లో భాగంగా రూ. 500 కోట్లతో తీవ్రంగా దెబ్బతిన్న స్టేట్ హైవేలు, జిల్లా ప్రధాన రహదారుల అప్ గ్రేడేషన్ కోసం పరిపాలనా అనుమతులు జారీ చేసిన నేపథ్యంలో, వాటిని సాధ్యమైనంత త్వరగా అమలు పరిచే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాలు, వరదలు నేపథ్యంలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారులకు త్వరితగతిన పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో వర్షాలతో దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి డ్రోన్ల ద్వారా సర్వే చేసి, సమగ్ర వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్‌సీ వివేకానందరెడ్డి, ఏపీఆర్డీసీ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కులాల మధ్య చిచ్చు వైసీపీకి అలవాటే

### - మంత్రి వాసంశెట్టి సుభాష్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కల్లుగీత ఉపకులాల మధ్య చిచ్చు పెట్టేలా గత వైసీపీ ప్రభుత్వం చీకటి జీవో తెచ్చిందని ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. ఇప్పుడు అదే వైసీపీ నేతలు శెట్టి బలిజలను ఓసీలో కలిపేస్తారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. శెట్టిబలిజలకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం తాజాగా జీవో తెచ్చిందన్నారు. రాజమహేంద్రవరంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కులాల మధ్య చిచ్చుపెట్టడం వైసీపీకి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. బీసీ రక్షణ చట్టం కోసం కూటమి ప్రభుత్వం న్యాయ సలహాలు తీసుకుంటోందని తెలిపారు. వైసీపీ నేతలు రాష్ట్రంలో యూరియా కొరత అంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నారని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయన్నారు.

## ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### - మంత్రి నాదెండ్ల మనోహర్



కాకినాడ (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. శుక్రవారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది కంటే రూ.3500 కోట్లు అదనంగా ఖర్చు చేయబోతున్నట్లు చెప్పారు. సూపర్‌ఫైన్ రకం ఈ ఏడాది అంచనాలకు మించి మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 40వేల పాఠశాలల్లో 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతామన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు

అమరావతి (చైతన్యరథం): పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. రానున్న 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

## చెత్తరహిత రాష్ట్రమే లక్ష్యం

- దేశంలోనే ఏపీని నెంబర్ వన్ స్థానంలో ఉంచుతాం
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీల్లో పలు సంస్కరణలు
- నిర్దేశించిన గడువుకు ముందే చెత్త మొత్తం తొలగిస్తాం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారంలో మంత్రి నారాయణ




విజయవాడ (చైతన్యరథం): చెత్త రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం అట్టహాసంగా జరిగిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా డైరెక్టర్లను అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛభారత్‌కు అనుగుణంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటైందన్నారు. స్వచ్ఛమైన తాగు నీటి సరఫరా, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజలకు ఎంతో కీలకమైందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం అమలు చేశామని, ఆర్థిక ఇబ్బందులున్నా....స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను ఏడాదిలోగా తొలగించాలని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని.. అందులో భాగంగా ఇప్పటివరకూ 81 లక్షల టన్నుల చెత్త తొలగించామన్నారు.

సీఎం చంద్రబాబు ఇచ్చిన టార్గెట్ అక్టోబర్ రెండో తేదీకి ముందుగానే 85 లక్షల టన్నులు తొలగిస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని 2014 లో నిర్ణయించుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న రెండు ప్లాంట్ లకు అదనంగా త్వరలో కొత్తగా ఆరు ప్లాంట్ ల నిర్మాణం ప్రారంభం కాబోతున్నాయని స్పష్టం చేశారు. ఈ ప్లాంట్‌లు అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ వచ్చే 7000 టన్నుల చెత్తలో 6500 టన్నుల చెత్త విద్యుత్ గా మారబోతుందని వెల్లడించారు. ఇదే జరిగితే దేశంలోనే ఏపీ నెంబర్ వన్ అవుతుందని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటి నుంచి వచ్చే నీటిని ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా బయటకు పంపిస్తామన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీల్లో డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని.. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ 100 శాతం స్వచ్ఛమైన తాగునీరు కుళాయిల ద్వారా అందిస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ ఏపీ దిశగా పనిచేస్తారని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## సంక్షోభ సమయంలో లోకేష్ స్పందన భేష్

- ఆయన చొరవలోనే స్వస్థలాలకు తెలుగు ప్రజలు
- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

అమరావతి (చైతన్యరథం): నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారు స్వస్థలాలకు క్షేమంగా చేరుకోవడంపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకురావటంలో మంత్రి లోకేష్ చూపించిన చొరవ యువ తరానికి, సహచర మంత్రులుగా తమకు ఆదర్శప్రాయమని కొనియాడారు. నేపాల్‌లో తెలుగు వారు తీవ్ర ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్న వేళ.. లోకేష్ చూపిన చొరవ అనిర్వచనీయం. ఏపీ సచివాలయం కేంద్రంగా.. నేపాల్ రాయబార కార్యాలయం, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ మంత్రి లోకేష్ స్పందించిన తీరు వల్లే సకాలంలో బాధితులను స్వస్థలాలకు తీసుకురాగలిగాం.

అనంతపురం సూపర్ సిక్స్ సభకు తప్పక హాజరు కావాల్సిన పరిస్థితుల్లో కూడా కాదనుకుని, కష్టాల్లో ఉన్న తెలుగువారిని ఆదుకోవడానికి ముందుండి కదిలిన లోకేష్ నడిపించిన విధానం నిజంగా స్ఫూర్తిదాయకం సంక్షోభ సమయంలో స్పందించిన తీరుతో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజల హృదయాలకు లోకేష్ మరింత చేరువయ్యారు. లోకేష్ పనితీరుపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి. సంక్షోభ సమయంలో ఫోన్ లో మాట్లాడుతూ, ధైర్యం చెప్పిన తీరుపై బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నేపాల్ లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా తమ స్వస్థలాలకు చేరుకునే వరకు మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం మాటల్లో వర్ణించలేనిది. నేపాల్ నుంచి ఆఖరి బాధితుడు స్వస్థలానికి చేరుకునే వరకు, కూటమి ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేస్తోంది. యువనేత లోకేష్ ప్రత్యక్షంగా కార్యాచరణలోకి దిగి, సమన్వయంతో ముందుకు సాగడం ద్వారానే.. బాధితులను సకాలంలో స్వస్థలాలకు చేర్చగలిగాం. సంక్షోభంలో వేళ బాధితులకు అందించిన భరోసా, మానసిక స్థైర్యం, బాసటగా నిలిచిన తీరు.. తెలుగు ప్రజల పట్ల చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి జనార్దన్ రెడ్డి అన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు



చీడికాడ (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం వీరనారాయణం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. రేషన్ వ్యవస్థలో పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. అనకాపల్లి జిల్లా మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు మైదానాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు.

# తెలుగు ప్రజలకు అండగా నారా లోకేశ్ : డీసీసీబీ చైర్మన్ కిమిడి



చీపురుపల్లి (చైతన్యరథం): నిరసనల కారణంగా నేపాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారని విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. తెలుగువారికి ఆపద వస్తే అండగా నిలిచి కాపాడిన మహోన్నత వ్యక్తిగా నారా లోకేశ్ నిలిచారు. బాధితులకు అవసరమైన ఆహారం, నీరు, వసతి, సౌకర్యాలు కల్పించటంతో పాటు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ప్రతి ఒక్కరిని రక్షించి, రాష్ట్రంలో వారి సొంత ప్రాంతాలకు పంపించిన ఘనత లోకేశ్‌కే దక్కుతుందన్నారు. జూన్లో కంబోడియా సైబర్ స్కామ్లో చిక్కుకున్న మీసాల ఆదిబాబు అనే తెలుగు యువకుని రక్షించిన ఘనత కూడా నారా లోకేశ్ అన్నారు. నేపాల్లో తెలుగు ప్రజలు చిక్కుకొని అల్లాడుతుంటే జగన్ మోహన్ రెడ్డి స్పందించకపోవడం విచారకరమన్నారు.

# ప్రజల సంతోషం.. రక్షణే తనకు ముఖ్యమని లోకేశ్ నిరూపించారు

**• ప్రజలు ఏమైపోతే మాకేమీ అనే విధంగా గత పాలకులు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "నేపాల్ హింసాకాండలో చిక్కుకున్న తెలుగువారిని కాపాడటంలో యువనేత, మంత్రి నారాలోకేశ్ చూపిన చొరవ, ముందుచూపుతో ఆయన వ్యవహరించిన తీరు నిజమైన నాయకత్వ లక్షణానికి ప్రతీక అని చెప్పాలి. ఒకవైపు రాష్ట్రప్రజలంతా కూటమి ప్రభుత్వం అమలుచేసిన సూపర్-6 పథకాల సంతోషంలో ఉండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌లు అనంతపురం విజయోత్సవ సభలో తలమునకలై ఉన్నవేళ, మంత్రి నారాలోకేశ్ తన ధర్మాన్ని నిర్వర్తించడంలో కృతకృత్యులయ్యారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుప్రజల సంతోషం..సంక్షేమంతో పాటు, వారి రక్షణ, యోగక్షేమాలే తమకు ముఖ్యమని నిరూపించుకుంది తెలుగుదేశం నాయకత్వం. గతంలో చంద్రబాబు ఉత్తరాఖండ్‌లో చిక్కుకున్న తెలుగువారిని రాష్ట్రానికి తరలించేవరకు నిద్రాహారాలు లేకుండా పనిచేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అటుపార్టీని, ఇటు ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న లోకేశ్, పనితీరు, పట్టుదలలో తండ్రికి తీసిపోని నిరూపించుకున్నారు. వివిధ కారణాలతో నేపాల్ వెళ్లి, అక్కడతలెత్తిన ప్రజాఉద్యమం హింసాత్మకంగా మారిన తరుణంలో ఎటూపాలేక చిక్కుకుపోయి, ప్రాణభయంతో అల్లాడుతున్న200లకు పైగా తెలుగుప్రజలతో నేరుగా మాట్లాడి, వారికి ధైర్యాన్నిచ్చారు లోకేశ్. 10వ తేదీ ఉదయం నుంచి 11వ తేదీ రాత్రి వరకు అటు కేంద్రప్రభుత్వం, ఇటు నేపాల్‌లోని భారతీయ రాయబార కార్యాలయం ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతూ, సహచర మంత్రులతో కలిసి తెలుగుప్రజల్ని సురక్షితంగా స్వస్థలాలకు తరలించడంలో లోకేశ్ నిజంగా విజయం సాధించారు. తన ముందుచూపు, ఆలోచనలు, పనితీరు, నాయకత్వ పటిమలో తండ్రికి తగ్గ తనయుడిగా భావి పాలకుడిగా లోకేశ్ రాష్ట్రప్రజల మనసులు గెలిచారు... గెలుస్తూనే ఉంటారు. ప్రజలు ఏమైపోతే మాకేమీ.. ప్రాజెక్ట్ గేట్లు తెగిపోయి కొట్టుకుపోతే మాకేమీ.. కల్తీసారా, కల్తీ మద్యానికి బలైతే తమదేం పోయింది.. తాము మాత్రం ప్యాలెస్‌లు దాటి బయటకు రాము అన్న గత పాలకులకు, ప్రజల రక్షణ కోసం సర్వకాల, సర్వావస్థల్లో అండగా ఉండే టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# దుష్ప్రచారం చేయటం వైసీపీకి అలవాటుగా మారింది

**●రాష్ట్రంలో యూరియా కొరత లేదు..పుష్కలంగా యూరియా వుంది**

**●వైసిపి సృష్టించిన సమస్యల సుడిగుండం నుంచి రాష్ట్రం బయట పడుతుంది**

**●మీడియాతో ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలనే ఆలోచనతో వైసీపీ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయటం ఒక అలవాటు మారింది. వైసిపి చేసే ఇలాంటి దుష్ప్రచారాలను ప్రజలు తిప్పి కొడుతున్నారని, అయినా వైసిపి నాయకుల తీరు మారటం లేదని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జగ్గయ్యపేటలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాంకి జరిగిన ఆత్మీయ అభినందన సభలో పాల్గొనటానికి విచ్చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పుష్కలంగా యూరియా వుందని, ఎక్కడ ఎలాంటి కొరత లేదన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం యూరియా పంపిణీపై పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశా యూరియా పంపిణీపై అధికారులతో ఒక ప్రత్యేక కమిటీ వేశారన్నారు. అందరికి యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని వైసిపి ఎమ్మెల్యేలు, డిపాజిట్ రాని నేతలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయటం విడ్డూరంగా వుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లోకి తిరక్కుండా, అధికారం లేనప్పుడు ప్రజల్లోకి రాకుండా వాస్తవాలు గ్రహించకుండా విమర్శలు చేసే వైసీపీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటలో డయేరియా కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలియగానే కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు వేగవంతంగా చేపట్టిందన్నారు. డయేరియా కారణంగా ఎవరు చనిపోలేదని స్పష్టం చేశారు. ప్రజలు వైసిపి నేతలు సృష్టించే అపోహలను నమ్మవద్దన్నారు. విజయవాడలో డయేరియాపై మంత్రులు, అధికారులు కలెక్టర్ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. బాధితులకు కూటమి ప్రభుత్వం అధికారులు, నాయకులు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.

# వైసీపీ అసత్య ప్రచారాలను సహించం : మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): అసత్య ప్రచారాలతో వైకాపా రెచ్చగొడితే ఊరుకునేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత మాజీ సీఎం జగన్‌కు ఏమాత్రం లేదన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతం కావడాన్ని వైకాపా తట్టుకోలేకపోతోందని విమర్శించారు. నిర్మాణమే చేపట్టని వైద్య కళాశాలలకు జగన్ పేరు వేసుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి 22 వైద్య కళాశాలలు తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. మెడికల్ కళాశాలల పేరుతో జగన్ రూ.6 వేల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వస్తే టెండర్లు రద్దు చేస్తామని వైకాపా నాయకులు బెదిరిస్తున్నారని మంత్రి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

## : ఎమ్మెల్యే గొండు శంకర్

**• ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం**



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను శుక్రవారం అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వ్యాఖ్యానించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అగ్గూరి కేశవరావు భార్యకు అగ్గూరి ఉషాకుమారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం నియోజకవర్గం పాతపట్నం మండలం కాగువాడ గ్రామానికి చెందిన అగ్గూరి కేశవరావు ప్రమాదవశాత్తు మరణించడంతో కుటుంబసభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ శాసనసభ్యులు మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. స్పందించిన సీఎం కార్యాలయం రూ.2,00,000 చెక్‌ను విడుదల చేశారు. సంబంధిత చెక్‌ను శుక్రవారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందజేశారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విష ప్రచారంతో గందరగోళం సృష్టిస్తున్న వైసీపీ

- సూపర్ సిక్స్ నుంచి యూరియా వరకూ ప్రతీదీ రాద్ధాంతమే
- శెట్టిబలిజ వర్గాన్ని ఓసీల్లో కలిపేస్తున్నారని దుష్ప్రచారం
- మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపాటు
- గీత కులాలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ జీవో అభినందనీయం
- శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు వెల్లడి




రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై అన్ని విషయాల్లో వైసీపీ వాళ్ళు మొదటి నుంచీ విషప్రచారం చేస్తూనే ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ అమలు చేయలేమని దుష్ప్రచారం చేసారు, తీరా అమలు చేస్తుంటే మరోవిధంగా విషప్రచారం మొదలు పెట్టారు, ఇప్పుడు యూరియా గురించి కూడా రాద్ధాంతం చేస్తూనే ఉన్నారు.. ఎక్కడైనా ఓ చిన్న సంఘటన జరిగితే దాన్ని భూతద్దంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. స్థానిక గణేష్ చౌక్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తదితరులతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ సూపర్ హిట్ చేశామని ఆయన అన్నారు. యూరియా కూడా దశలవారీగా విడుదల చేస్తుంటే, వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఏదైనా సరుకు దొరకడం లేదని ప్రచారం చేస్తే ఎక్కువ కొనుక్కుని నిల్వ చేసుకుంటే, కృత్రిమ కొరత ఎలా ఏర్పడుతుందో అలాగే యూరియా విషయంలో వైసిపి దుష్ప్రచారం కారణంగా కృత్రిమ కొరతకు దారితీసిందని మంత్రి సుభాష్ ఒక ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

**శెట్టి బలిజలకు అన్యాయమంటూ నకిలీ ప్రచారం:**

బిసిలకు అన్యాయం చేస్తున్నట్టు, శెట్టిబలిజలకు అన్యాయం చేస్తున్నట్టు, ఓసీల్లో కలిపేస్తున్నట్టు, రకరకాలుగా వైసిపి వాళ్ళు ప్రచారం చేస్తున్నారని మంత్రి సుభాష్ తీవ్రంగా ఖండించారు. వైసిపి హయాంలో శెట్టిబలిజలతో సహ గీత కులాలను గౌడగా వ్యవహరించే విధంగా చీకటి జీవో తెచ్చి, దాన్ని ఇప్పుడు సాకుగా చూపించి విషప్రచారం చేస్తోందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దృష్టికి తేవడంతో కూటమి ప్రభుత్వం స్పందించి ఆయా ప్రాంతాల్లో గీత కులాలను ఎలా వ్యవహరిస్తారో అలాగే సర్టిఫికెట్స్ ఇచ్చేలా జీవో ఎం ఎస్ నం 6 (11.9.2025) తెచ్చినట్లు మంత్రి సుభాష్ చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు చెబుతున్నామని ఆయన అన్నారు. వైసిపి హయాంలో రాజకీయంగా, ఆర్ధికంగా, సామాజికంగా అణచివేశారని, ఇప్పుడు ఏమీ ఎరగనట్టు మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి సుభాష్ విమర్శించారు. స్థానిక సంస్థల్లో 34శాతం బిసిలకు రిజర్వేషన్ ఉంటే, అది 24శాతానికి పడిపోతే వైసిపీ ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. బిసిలకు వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, చివరకు ఆదరణ పథకం కూడా ఆపేసిందని వాపోయారు.

**బిసిలకు న్యాయం చేసేది తెలుగుదేశమే గీతకులాలకు ఇబ్బంది లేకుండా జీవో :కుడుపూడి సత్తిబాబు**

బిసిలకు న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీయేనని ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు స్పష్టం చేసారు. గీత కులాలైన గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత కులాలను ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా పిలుస్తారని, గీత కులాల ఐక్యత కోసం సర్దార్ గౌతు లచ్చన్న చేసిన కృషికి అనుగుణంగా 2014లో తెలుగుదేశం ప్రభుత్వం వ్యవహరించిందని, అయితే వైసిపి ప్రభుత్వం ఈ కులాలను విడగొట్టి, కార్పొరేషన్లు ఏర్పాటుచేసి విభజన తెచ్చిందని ఆయన అన్నారు. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక దీన్ని సరిదిద్ది ఏ ప్రాంతంలో గీత కులానికి ఉన్న ప్రాధాన్యత ను గుర్తించి ఆ పేరుతోనే సర్టిఫికెట్ ఇచ్చేలా జీవో ఎం ఎస్ నం 6 (11.9.2025 ) ఇచ్చిందని కుడుపూడి సత్తిబాబు చెప్పారు. మంత్రి సుభాష్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లిన వారం రోజుల్లోనే ప్రభుత్వం నుంచి సానుకూలంగా జీవో వచ్చేలా చేశారన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, మంత్రి సుభాష్‌లకు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ఆదరణ పథకం పునరుద్ధరించి 1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం భావించి, దాన్ని ఇప్పుడు 1500కోట్లకు పెంచాలని కూడా నిర్ణయించిందని ఆయన చెప్పారు.

**దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాలు:**

బిసి కులాల ఉద్యమానికి ఊతమిచ్చి, శెట్టిబలిజ వర్గానికి గుర్తింపు తెచ్చిన దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని రాజమండ్రిలో పెట్టామని సత్తిబాబు గుర్తుచేస్తూ, త్వరలో బోడసుకుర్రులో కూడా 15అడుగుల విగ్రహం పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. అలాగే వేమగిరి సెంటర్‌లో కూడా పెడతామని తెలిపారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ కడలి రామ కృష్ణ, చింతపల్లి నాని, కొప్పి శెట్టి చిన్నా, పాలిక సతీష్, శీలం గోవింద్, డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నౌకాదళ అధికారులతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమావేశం



ఏలూరు (చైతన్యరథం): పోలవరం నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో శుక్రవారం నేవీ అధికారులతో ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఈ ప్రాజెక్టు కోసం జీలుగుమిల్లి ప్రాంతంలో స్థల పరిశీలన కూడా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రాజెక్టు పురోగతిపై నౌకాదళ అధికారులను ప్రశ్నించారు. నేవీ అధికారులు మాట్లాడుతూ... జీలుగుమిల్లి ప్రాంతంలో 3 గ్రామాల పరిధిలో 1166 ఎకరాలు గుర్తించామని, భూసేకరణ పూర్తయితే త్వరలోనే పనులు మొదలుపెడతామని, 10 ఏళ్లలో ఇది పూర్తి అవుతుందని సమాధానం ఇచ్చారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు.. గతంలో పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ సమయంలో వచ్చిన ఇబ్బందులను నేవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు మొదటగా ప్రాధాన్యత ఇవ్వాలని నౌకాదళ అధికారులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. నౌకాదళ అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత విలేఖరులతో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. వెనుకబడ్డ మారుమూల ప్రాంతాలు కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబుగారి సహకారంతో పట్టుబట్టి పోలవరం ప్రాంతానికి ఈ నేవీ ఆర్మ్స్ డిపో ప్రాజెక్టును తీసుకువచ్చానన్నారు. కాకినాడ, విశాఖ తీర ప్రాంతం ఇక్కడికి దగ్గరగా ఉండటం వల్ల కూడా కేంద్రం తమ ప్రతిపాదనను ఆమోదించిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, అపోహలు వీడి స్థానిక ప్రజలంతా సహకరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రారంభంలో 500 నుంచి 1000 మందికి భవిష్యత్తులో 2000 మందికి స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ చెప్పారు. స్థానిక యువతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున నైపుణ్య శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు కూడా చేస్తామని అన్నారు. దాదాపు 2 వేల మంది నేవీ సిబ్బంది ఇక్కడ పనిచేస్తారని అధికారులు తమకు చెప్పారని, స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు, హోటళ్ల వంటివి రావడంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ప్రతిష్ఠాత్మకమైన "కేంద్రీయ విద్యాలయం" సంస్థను కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని నేవీ అధికారులు చెప్పారన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యాటకం కూడా అభివృద్ధి అవుతుంది. నిర్మాణాలు ప్రారంభించినప్పటి నుంచే 60 శాతం మంది పనివారిని స్థానికంగానే తీసుకుంటామని నేవీ అధికారులు తమకు హామీ ఇచ్చారన్నారు.

1944 నుంచే దేశంలో ఆయుధ డిపోల ఏర్పాటు జరుగుతోందని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉంటాయనీ, విశాఖతో సహా దేశంలో అనేక ఆయుధ డిపోలు ఉన్నాయని ఇప్పటి వరకు ఎటువంటి ప్రమాద ఘటనలు జరగలేదని ఎంపీ వివరించారు. నేవీ ప్రాజెక్టుకు భూమి కేటాయించే ప్రాంతంలో 400 నుంచి 500 నివాస గృహాలు ఉన్నాయని, వారికి వేరే చోట వసతి కల్పిస్తారనీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 470 కోట్లు కేటాయిస్తున్నారనీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేశాకే పనులు ప్రారంభిస్తారని, త్వరలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అంగీకారం తీసుకుంటామన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషివల్లే ఈ ప్రాజెక్ట్ పోలవరం ప్రాంతానికి వచ్చిందని చెబుతూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే బాలరాజు.

జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి, పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే ఈ ప్రాంతంలోని ప్రజలు, యువత జీవన విధానం మారుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, రూ.2 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఎంపీ తెలిపారు. నేవీ ప్రాజెక్టు ఈ ప్రాంతానికి రావటం పోలవరం నియోజకవర్గానికే కాకుండా ఏలూరు జిల్లాకి, రాష్ట్రానికి కూడా గర్వకారణం అని, దీనివల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయేది డిపో మాత్రమే, తయారీ కర్మాగారం కాదని, ఎటువంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని మరోసారి కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ప్రజల్లో అపోహలు ఉంటే తొలగిస్తామని, మీడియా సహకరించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. నేవీ అధికారులతో జరిగిన సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో పాటు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస రావు, కలెక్టర్ వెట్రిసెల్వి, నేవీ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మంగళగిరికి క్షేమంగా చేరుకున్న 11 మంది నేపాల్ యాత్రికులు

- నేపాల్ నుంచి తెలుగువారిని రక్షించడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర అపూర్వం
- రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య



మంగళగిరి (చైతన్యరథం): నేపాల్‌లో జరుగుతున్న అల్లర్ల కారణంగా చిక్కుకుపోయిన 215 మంది తెలుగు వారిని సురక్షితంగా స్వస్థలాలకు రప్పించడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర అపూర్వమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య కొనియాడారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తెలుగు ప్రజలను స్వస్థలాలకు చేర్చిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. శు క్రవారం ఉదయం మంగళగిరి నియోజకవర్గంకు చెందిన 11 మంది యాత్రికులు క్షేమంగా చేరుకున్నారని అన్నారు. నేపాల్‌లో జరుగుతున్న మారణహోమంలో తెలుగువారు ఉన్నారని తెలిసిన వెంటనే మంత్రి లోకేష్ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి, అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని నేరుగా అమరావతిలోని సచివాలయానికి చేరుకున్నారని వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చి సహాయక చర్యలను సమన్వయం చేసిన మంత్రి లోకేష్ బాధితులతో నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని ఆయన తెలిపారు. ఎక్కడ చిక్కుకుపోయారో వారి లొకేషన్ కోఆర్డినేట్లు, మ్యాపులు సిద్ధం చేయించి, ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, వసతి సదుపాయాలను కల్పించేలా కృషి చేశారని గుర్తుచేశారు. మంత్రి లోకేష్ కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ సుమారు 215 మంది తెలుగువారిని సురక్షితంగా రక్షించడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడైనా తెలుగువారికి అపద కలిగితే ముందుండి సాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మరోసారి నిరూపించారన్నారు. జూన్ 2025లో కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లకు బలైన తెలుగు యువకులను రక్షించడంలోనూ మంత్రి నారా లోకేష్ ముందుండి కృషి చేశారన్నారు. ఇప్పుడు నేపాల్‌లో చిక్కుకున్న వారిని రక్షించడంలోనూ అదే తపనతో ముందుకు వచ్చారన్నారు. కానీ ఈ సున్నితమైన సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుంచి మాత్రం కనీస స్పందన కూడా రాలేదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన సందర్భంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని, గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడిన వారిని స్వదేశానికి రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు అదే సంప్రదాయాన్ని మంత్రి లోకేష్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నేపాల్‌లో ఆపదలో చిక్కుకున్న ఒక్కో తెలుగు వ్యక్తిని సురక్షితంగా స్వదేశానికి చేర్చడంలో మంత్రి నారా లోకేష్ కృషి విశేషమని, ఈ ఘటనతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి మరోసారి భరోసా కలిగిందని తెలిపారు.

# అమరావతిపై జగన్ కుట్రలు మళ్లీ మొదలయ్యాయి

●ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం): ప్రజా రాజధాని అమరావతిపై జగన్మోహన్‌రెడ్డి కుట్రలు మళ్లీ మొదలుపెట్టారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అనుచరులైన సజ్జల రామకృష్ణారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిల ద్వారా అసలు కుట్రలు బయటపడుతున్నాయని ఆయన విమర్శించారు. జగన్‌రెడ్డి అధ్వర్యంలో మరోసారి అమరావతిపై అసత్య ప్రచారాలు, దుష్ప్రచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రైతులపై పెట్టిన కేసులు, మహిళలపై చేసిన దాష్టీకాలు ఏపీ ప్రజలు ఇంకా మరచిపోలేదు అని పేర్కొన్నారు. మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని చీల్చాలని కుట్రలు చేసి, అభివృద్ధిని వెనక్కి నెట్టిన వారికి అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజలు తిరస్కరించిన నేత తిరిగి మళ్లీ ఏ ముఖం పెట్టుకొని రాజధాని గురించి మాట్లాడతారని ప్రశ్నించారు. ఎన్ని కుట్రలు చేసినా, అమరావతిని ప్రజల రాజధానిగా, విశాఖను ఐటీ హబ్‌గా, రాయలసీమను ఆగ్రికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే బాధ్యత చంద్రబాబునాయుడి నేతృత్వంలోని కూటమికే చెల్లుతుందన్నారు.

# దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రండి? : ఎమ్మెల్యే నసీర్

- మెడికల్ కాలేజీలపై జగన్ విషం కక్కుతున్న జగన్‌ను ప్రజలు ఛీ కొడుతున్నారు



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత వైసీపీ ఎమ్మెల్యేను అభివృద్ధి అడిగితే శాపాలు పెట్టారని, ఇప్పుడు అడగకుండానే అభివృద్ధి పనులు చేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక పాత గుంటూరులో రూ.1.42 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... ఏడాది కాలంలోనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. పాత గుంటూరులో గత ప్రభుత్వంలో టీడీపీ కార్పొరేటర్‌ను గెలిపించినందుకు ఐదేళ్ల ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి దూరం చేశారని తెలిపారు. వైసీపీ నాయకులు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని చౌకబారు విమర్శలు చేస్తే తాటతీస్తామని హెచ్చరించారు. దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని, తాను ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో నిర్మించేందుకు నిర్ణయించిందని, ఎవరు నిర్మిస్తారో చూస్తామని జగన్ బెదిరింపులకు దిగుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులను జైల్లో ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, గతంలో ఎన్నడూ లేని విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా తాను ముందు నిలుస్తానని స్పష్టం చేశారు. రామాలయం వీధిలో రూ.40.50 లక్షలు, బ్రహ్మగిరి ఆలయ వీధి రూ.41 లక్షలు, యాదవ బజారులో రూ.9.85 లక్షలు, గొలుసుకొండలరావు నగర్ రూ.16 లక్షలు, నితంజయ నగర్ రూ.33.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.

# ప్రజల కోసం నా చివరి శ్వాస వరకు సేవ చేస్తూనే ఉంటా

●కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు నిర్వహించిన అభినందన సభలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “గత 40 ఏళ్లుగా జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నాను. ఎన్టీ రామారావు నాయకత్వం నుంచి నేటి చంద్రబాబునాయుడు నాయకత్వం వరకు నియోజకవర్గ అభివృద్ధికి నావంతు సహకారం అందించాను. నాకు ఉన్న శక్తి, ఓపిక ఉన్నంత వరకు ఈ నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటాను. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి నా కృతజ్ఞతలు. రైతులకు సకాలంలో రుణాలు అందించడమే నా ప్రధాన లక్ష్యం. దానిలో భాగంగానే నేడు జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని సొసైటీల ద్వారా రైతులకు రూ.12 కోట్లు మంజూరు చేశాం” అని రఘురాం తెలిపారు.

**ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ...** “నెట్టెం రఘురాం అభినందన సభకు రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో సమస్యల పరిష్కారంలో ఆయన పెద్దదిక్కుగా నిలుస్తున్నారు. రైతులకు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించేందుకు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఆయన చేస్తున్న కృషి అభినందనీయం. భవిష్యత్తులో ఆయనకు మరిన్ని ఉన్నత స్థానాలు రావాలని కోరుకుంటున్నాను. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యతో కలిసి వేదాద్రి ఎత్తిపోతల పథకం, ముక్త్యాల, పోలంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల అభివృద్ధికి కృషి చేస్తున్నాము. పోలంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం ఎంపీ నిధులు కేటాయించాము. జగ్గయ్యపేట భౌగోళికంగా హైదరాబాద్-విజయవాడ మధ్యలో ఉండి కూడా పారిశ్రామిక అభివృద్ధి సాధించలేకపోయింది.

**ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ...** “నెట్టెం రఘురాం గారికి అభినందన సభ నిర్వహించడం ఆనందంగా ఉంది. ఆయనతో కలిసి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటాము. ఎంపీ గారితో కలిసి అవసరమైన మౌలిక సదుపాయాలను సాధించి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తాము” అన్నారు.

**మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్ధన్ మాట్లాడుతూ...** “దశాబ్ద కాలం తర్వాత జగ్గయ్యపేటలో ఇలాంటి సభలో పాల్గొనడం ఆనందంగా ఉంది. నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను” అని అన్నారు.

# ఈ నెల 16న వినుకొండలో కోడెల శివప్రసాద్ విగ్రహావిష్కరణ

- భారీగా తరలి రావాలని చీఫ్ విప్ కార్యాలయం పిలుపు



వినుకొండ (చైతన్యరథం): పల్నాడు ప్రాంతానికే ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చిన మాజీ సభాపతి, మాజీమంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. ఎమ్మెల్యేగా, వివిధ శాఖల మంత్రిగా, నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్‌గా ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా సెప్టెంబర్ 16 కోడెల శివప్రసాద్ వర్ధంతి సందర్భంగా వినుకొండలోని ఎన్ఎస్‌పీ మైదానంలో ఆ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఆ మేరకు ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుందని వెల్లడించారు. పల్నాడు ప్రాంతానికే కాక ఉమ్మడి గుంటూరు జిల్లా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనే తనదైన ముద్ర వేసిన అరుదైన వ్యక్తి కోడెల అని, ఆయన స్థానిక ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధికి సూచికగా విగ్రహ ఆవిష్కరణకు అంతా భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, వైద్య రంగాలలో కోడెల సేవలు, పల్నాడు జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి పోతుందని ఆ స్మృతులకు గౌరవంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభాపతి అయ్యన్నతో పాటు పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అహ్మద్ షరీఫ్, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరామ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గుడివాడ ఆటోనగర్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా

- ప్రస్తుత ఆటోనగర్ దుస్థితి బాధాకరం : ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిన గుడివాడ ఆటోనగర్‌కు పూర్వ వైభవం తీసుకొస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆటోనగర్ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే రాము చెప్పారు. గుడివాడ పట్టణం ఆటోనగర్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం పర్యటించారు. స్థానికంగా శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ప్రాంగణంలో నుగలాపు జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ద్వారకా తిరుమల చిన్న తిరుపతి దేవస్థానానికి అందిస్తున్న 4వేల లీటర్ల వాటర్ ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాము... దేవస్థాన ప్రతినిధులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రాముఖ్యత కలిగిన గుడివాడ ఆటోనగర్ గత పాలకుల నిర్లక్ష్య ఫలితంగా, సమస్యల వలయంలో మునిగిపోయి అభివృద్ధికి దూరంగా ఉండడం బాధాకరమన్నారు. మోటార్ ఫీల్డ్ కుటుంబం నుంచి వచ్చిన తనకు గుడివాడ ఆటోనగర్‌తో ఎనలేని అనుబంధం ఉందని నాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే రాము నెమరు వేసుకున్నారు. ప్రస్తుత ఆటోనగర్ దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఆవిష్కరణకు నిలయమైన గుడివాడ ఆటోనగర్‌కు పూర్వ వైభవం తీసుకొస్తానని... రానున్న రోజుల్లో మరిన్ని ఆవిష్కరణలు జరిగేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నుగలాపు ట్రస్ట్ కన్వీనర్ నుగలాపు సురేష్,టిడిపి నాయకులు డాక్టర్ గోర్జీ సత్యనారాయణ్, చేకూరు జగన్ మోహన్ రావు, నిమ్మగడ్డ సత్యసాయి పాల్గొన్నారు.

# నందిగామలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన



నందిగామ (చైతన్యరథం): వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా వచ్చిన నాటి నుంచి ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. శనివారం నందిగామలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకువచ్చేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ముందుకు సాగుతున్నామని, సౌమ్యంగా ఉండే ఎమ్మెల్యే సౌమ్య పని విషయంలో శివంగిలా పనిచేస్తుందన్నారు. నందిగామ నియోజకవర్గ ప్రజలకు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రావడం సంతోషంగా ఉందన్నారు.

# సంక్షేమాభివృద్ధి పాలనాదక్షుడు సీఎం చంద్రబాబు

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు, (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం ఏకకాలంలో అమలు చేసే పాలనా దక్షత ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరు పేట మండలం జగదేవి పేట గ్రామంలో 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, యాభై లక్షల నుడా నిధులతో నిర్మించనున్న డ్రైన్ల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. 50 లక్షల 15 ఆర్థిక సంఘ నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ అనంతరం నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి జగదేవిపేట గ్రామ పరిధిలో ఆమె 50 లక్షల నుడా నిధులతో డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులను అధిగమించి తల్లికి వందనం, మత్స్యకారసేవలో, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారంటూ సీఎం చంద్రబాబు దక్షతను కొనియాడారు. నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించి మంత్రి లోకేష్ తన సమర్థతను నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పల్లె పండుగ పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా మార్చిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌దేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఆదరాభిమానాలు చూరగొంటున్న స్త్రీశక్తి మహోన్నత సంక్షేమ పథకంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. విజయదశమి కానుకగా ప్రభుత్వం ఆటో సోదరులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించబోతున్నట్టు ఆమె తెలిపారు. ధనిక, పేద వ్యత్యాసం లేకుండా యూనివర్సల్ హెల్త్ స్కీం ద్వారా రాష్టంలో ప్రతి ఒక్కరికీ 25 లక్షల ఆరోగ్య బీమా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు జగదేవి పేట గ్రామానికి కావాల్సిన రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎన్నికల సందర్భంగా యిచ్చిన హామీని దశల వారీగా అమలు చేస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ళు, ఇళ్ల స్థలాల కేటాయింపులలో జరిగిన అవకతవకలను సరిదిద్ది త్వరలోనే అర్హులైన పేదల సొంతింటి కల సాకారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, కుదురు రాధాకృష్ణారెడ్డి, కుదురు చంద్రారెడ్డి, బొల్లినేని రవి నాయుడు, హరినాయుడు, మల్లికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సర్వేపల్లి సమగ్రాభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం

సర్వేపల్లి, (చైతన్యరథం): రూ.60 లక్షలతో రెండు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన సెయిల్ కంపెనీకి ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రూ.59 లక్షలతో 185 సోలార్ వీధిలైట్లు, రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లతో పాటు రూ.80 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. ఆర్డీఎస్ఎస్ లో భాగంగా రూ.88 లక్షలతో ఈదూరులో త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పన అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయం భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. రూ.కోటితో మండపం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిగిలిన రెండు కిలోమీటర్ల రోడ్డును కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలుగువారికి అండగా కూటమి ప్రభుత్వం

### రాజంపేట టీడీపీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు



రాజంపేట, (చైతన్యరథం): మంచి ప్రభుత్వం లో అందరికీ మేలు జరగుతుందని రాజంపేట టీడీపీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. ఆపద అంటే ఆదుకునే బాధ్యత ఉన్న పాలన రాష్ట్రంలో ఉందన్నారు. పాలనతో పాటు ప్రజలకు భరోసా ఇవ్వటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. నేపాల్ అల్లర్లలో ఇరుకున్న తెలుగు వారి కోసం కూటమి ప్రభుత్వ చర్యలు ప్రతి రాష్ట్రానికి ఆదర్శమన్నారు. నేపాల్ బాధితులను ఆదుకోవాలని కనీసం జగన్ రెడ్డి డిమాండ్ అయినా చేశారా అని నిలదీశారు. ఎంత సేపు ప్రతిపక్ష హెూదా కోసం పోరాడడం తప్ప ప్రజల బాధలు పట్టవా అని ఎద్దేవా చేశారు. నేపాల్‌లో ఉన్న తెలుగు ప్రజల కోసం ప్రత్యేక విమానాలు పంపి తెలుగువారు ప్రపంచంలో ఎక్కడ ఉన్న ఆదుకోవడం తన బాధ్యత, తమ కర్తవ్యం అని నిరూపించిన కూటమి ప్రభుత్వం తెలుగోడుకి అండగా ఉంటుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో వారంలో రెండు రోజులు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

# కోదండరామాలయ పనులకు శ్రీకారం

చిత్తూరు, (చైతన్యరథం): రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ సచివాలయంలో కలిశారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, తవణంపల్లిలోని కోదండ రామస్వామి దేవాలయాన్ని ఆధునీకరణ, ప్రహరీ ఏర్పాటు, లడ్డు పోటు నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ కిందిస్థాయి సిబ్బందికి వెంటనే ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవాలయంలో తొలగించిన 16 మంది ఉద్యోగస్తులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వీరిని తక్షణం విధుల్లోకి తీసుకునేందుకు తగిన నివేదిక సిద్ధం చేయాలని కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినందుకు హరిజవహర్ లాల్‌కు ధన్యవాదాల తెలిపారు.

# మంత్రి లోకేష్‌కు తెలుగు ప్రజలు జేజేలు



అమరావతి, (చైతన్యరథం): నేపాల్ హింసకాండలో చిక్కుకున్న తెలుగువారిని కాపాడకోవడంలో మంత్రి నారా లోకేష్ చూపిన చొరవ దేశవ్యాప్తంగా తెలుగు ప్రజలంతా కూడా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు లకు ప్రజలు జేజేలు పలుగుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్నుదాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నారా లోకేష్ నిలిచారని ఆయన కొనియాడారు నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగువారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారని ఆయన తెలిపారు అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారని రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారని ఆయన తెలిపారు బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారని ఆయన తెలిపారు ఆయన కొనియాడారు.



# సీఎం ప్రకటనతో ఆటో డ్రైవర్లకు పండగే.. పండగ!

### ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం




నెల్లూరు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాహన మిత్ర పథకాన్నీ ప్రకటించిన నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి లు ఆటో డ్రైవర్లతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో ఉన్న లక్షలాది మంది ఆటో డ్రైవర్లు పండుగ వాతావరణం లో ఉన్నారని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే వారికోసం ఇంకా చాలా చేయాలనిపిస్తుంది అని అన్నారు. చంద్రబాబు వాహన మిత్ర ను ప్రకటించడం ఎంతో సంతోషమని, ఫ్రీ బస్సు వచ్చాక ఆటో డ్రైవర్ల పై కొత్త గొప్ప ప్రభావం పడిందని దానికి స్పందించిన చంద్రబాబు వెంటనే వాహన మిత్రను ప్రకటించారని అన్నారు. ప్రజలకు ఉచితంగా ఇవ్వడం ఆటో డ్రైవర్ను కాపాడటం రెండూ ప్రభుత్వం యొక్క బాధ్యతని తెలిపారు. నిధులు మెండుగా ఉండి సంక్షేమాలను చేయటం లేదని, గతవైసీపీ ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 10,000 ఇచ్చి ఫైన్ల రూపాన తిరిగి 20,000 వసూలు చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్లు ఆర్థికంగా బలపడాలని వారి బిడ్డలు ఉన్నత చదువులు చదవాలన్న ఆలోచనతో చంద్రబాబు వాహన మిత్ర తీసుకువచ్చారని అన్నారు. ఆటో డ్రైవర్ల అందరి తరపున చంద్రబాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ లో లేనటువంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న సూపర్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఫైన్లు వేసే అయిన విషయాన్నీ కూడా ఆటో డ్రైవర్లకు తెలియకుండా పోలీస్ గ్రౌండ్ కు పిలిచి వేళల్లో ఫైన్ లు వేశారని, ఆ సమయంలో ఇంట్లో ఆడవారి పుస్తెలు తాకట్టు పెట్టి ఫైన్లు కట్టారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీని నమ్మి నెల్లూరు నగరంలో మొట్టమొదటిగా వందలాదిమంది ఆటో డ్రైవర్లు పార్టీలో చేరారని, ప్రజా శ్రేయస్సే టిడిపి చంద్రబాబు ధ్యేయమని అన్నారు.

# ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

## ఎన్టీఆర్ వైద్య సేవల్ని మరింత విస్తృతం చేస్తున్నాం, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు, (చైతన్యరథం): రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసాగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలో 41మందికి రూ. 31.39లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరుకాగా ఈరోజు రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలకు చెందిన మొత్తం 15మంది లబ్దిదారులకు 10లక్షల 83వేల 364 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ వైద్యసేవల్ని మరింత విస్తృతం చేసినట్టు చెప్పారు. అయితే దీనిని ప్రైవేటు పరం చేస్తున్నట్టు వైసీపీ నాయకులు విషప్రచారం చేస్తున్నట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం కంటే ఈ సేవల్ని మరింత మెరుగ్గా అందిస్తామన్నారు. కొంత మంది ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే 14నెలల కాలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించినట్టు చెప్పారు. ఈవిషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ముందు ఎమ్మెల్యే సునీత నరసంపల్లి, వెంకటాపురం సమీపంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రాలకి వెళ్లారు. అక్కడ పలు రకాల పంటల్ని పరిశీలించి.. కూలీలతో మాట్లాడారు. వారం రోజులుగా సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ఏర్పాట్లు, మంత్రుల రాక తదితర వాటితో బిజీగా గడిపిన ఎమ్మెల్యే సునీత తన సొంత క్షేత్రంలో చాలా సేపు గడిపారు.

# ఎక్కడ ఆపద వచ్చినా టీడీపీ సాయం పక్కా

## నేపాల్ కల్లోల బాధితులను ఇళ్లకు చేర్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి, వెంకటశివుడు

అనంతపురం,(చైతన్యరథం): ఎక్కడ ఆపద వచ్చినా అక్కడ టీడీపీ సాయం పక్కాగా ఉంటుందని ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ నేపాల్ నుంచి తెలుగువారిని తీసుకురావడమేనని అనంతపురం ఎమ్మెలేయ దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగు వారిని సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చామన్నారు. ఇది మంత్రి నారా లోకేష్ చొరవ వలనే సాధ్యమైందన్నారు. నేపాల్ నుంచి సురక్షితంగా మల్లికార్జున, శశికళ దంపతులు ఇంటికి చేరారు. మల్లికార్జున ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శించారు. ప్రభుత్వానికి, మంత్రి లోకేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి లోకేష్ చిత్రపటానికి దగ్గుపాటి, మల్లికార్జున దంపతులు పాలాభిషేకం చేశారు. మంత్రి లోకేష్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. విపత్తుల సమయంలో బాధితులకు అండగా ఉండేది చంద్రబాబు మాత్రమేనన్నారు. గతంలో కర్నూలు, విజయవాడ వరదలు, హుదూద్ వంటి సమయంలో ఇది అందరికీ కనిపించిందన్నారు. ఇప్పుడు అదే బాటలోనే మంత్రి నారా లోకేష్ పయనిస్తున్నారన్నారు. నేపాల్ అల్లర్లలో మన తెలుగువారు 225 చిక్కుకుపోయారన్నారు. దీనిపై మంత్రి లోకేష్ వెంటనే ఆర్టీజీఎస్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు. నలుగురు మంత్రులతో నిరంతరం పర్యవేక్షించారు. నేపాల్ నుంచి సురక్షితంగా అందర్నీ తీసుకొచ్చారు. రాయలసీమలో 40మంది, అనంతపురం జిల్లాలో 14మందిని ఇంటికి చేర్చారన్నారు.



# ఈ సూపర్ సక్సెస్ వెనుక కష్టమంతా కార్యకర్తలదే

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, (చైతన్యరథం): సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సూపర్ సక్సెస్ వెనుక అర్బన్ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త, నాయకుడు 10రోజుల కష్టం ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రాష్ట్ర జిల్లా నగర కమిటీ నాయకులు, క్లస్టర్, కోక్లస్టర్ యూనిట్ ఇన్ ఛార్జిలతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతపురంలో సభ నిర్వహించాలని నిర్ణయించిన రోజు నుంచి సభ విజయవంతం అయినప్పటి వరకు జరిగిన పరిణామాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రస్తావించారు. వాస్తవంగా అనంతపురంలో రాష్ట్ర స్థాయి సభ అందునా మూడు పార్టీలతో కలిసి నిర్వహిస్తున్న తొలి సభ కావడంతో ఎలా జరుగుతుందోనన్న ఆందోళన ఉండేదన్నారు. అన్నికంటే ముఖ్యంగా నా ఆధ్వర్యంలో జరుగుతున్న సభ కావడంతో మరింత బాధ్యత పెంచిందన్నారు. కానీ ప్రతి నాయకుడు, కార్యకర్త దీనిని బాధ్యతగా తీసుకుని రెయింబవళ్లు కష్టపడ్డారన్నారు. పక్క నియోజకవర్గం నుంచి తాను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ ఆశీస్సులతో ఇక్కడికి వచ్చినప్పుడు కార్యకర్తలు, నాయకులు అక్కున చేర్చుకున్నారన్నారు. అనంత వెంకట్రామిరెడ్డి లాంటి ఒక సీనియర్ నాయకుని మీద పోటికి నిలబడితే.. ఏకంగా 23వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. ఆ తర్వాత తాను అనేక ఆటు పోట్లు ఎదుర్కొన్నానని.. కొందరు నాయకులకు చిన్న చిన్న స్పర్థలు ఉన్నా సభ సమయం వచ్చే సరికి అంతా కలిసి పని చేశారన్నారు. ఈ సభ విజయవంతం చేసి మరోసారి నన్ని గెలిపించారన్నారు. ఈ సభ సక్సెస్ కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున ఫోన్లు చేసి అభినందిస్తున్నారన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ విజయవంతం చేసిన మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనన్నారు. మన దైనందిన కార్యక్రమాల్లో ఎన్నో అనుకుంటుంటాం.. అవన్నీ మనసులో పెట్టుకోకుండా ఎవరైనా సరే మీరు నా ప్రాణంతో సమానమని.. నాతో గొడవ పడి పని చేయించుకునే స్వేచ్ఛ మీకుందన్నారు. నా కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్నది మీరు మాత్రమేనన్నారు. మరో 15ఏళ్లు టీడీపీ అధికారంలో ఉంటుందని.. ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతపురం నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరోవైపు ఈ సభ విజయవంతం చేయడంలో పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, పత్రికా ప్రతినిధుల పాత్ర కూడా ఉందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# గాయపడిన టీడీపీ కార్యకర్తలకు పరిటాల శ్రీరాం సాయం

ధర్మవరం, (చైతన్యరథం): సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు వెళ్లి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురైన టీడీపీ నేతను ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామానికి చెందిన చిన్న మోపిర్ రెడ్డి బుధవారం జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు హాజరయ్యారు. సభ అనంతరం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డారు. బాధితున్ని చికిత్స నిమిత్తం ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం సాయంత్రం శ్రీరామ్ ఆర్డిటి ఆసుపత్రికి వెళ్లి మోపిర్ రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితునికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. శ్రీరామ్ వెంట తాడిమర్రి మండలానికి చెందిన నాయకులు వెళ్లారు.



# బుట్టా రేణుక.. వట్టి మాటలు కట్టిపెట్టాలిక : ఎమ్మెల్యే జయ నగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు, (చైతన్యరథం): ప్రభుత్వం ఆసుపత్రి గురించి మాజీ ఎంపీ, వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక నిజాలు తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం జనసేన పార్టీ ఇంచార్జి రేఖ గౌడ్, బీజేపీ నాయకులు నరసింహులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఫేక్ ప్రచారాలకు కేరఫ్ వైస్సార్సీపీ అని, కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచికి తప్పుడు ప్రచారం చేయడమే లక్ష్యంగా పని పెట్టుకుందని అన్నారు. బుట్టా రేణుక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సరిగ్గా లేరని, పరికరాలు సక్రమంగా లేవనడం విడ్డూరంగా ఉందన్నారు. నాబార్డ్ నిధులు కింద టీడీపీ హయాంలో 100 పడకల ప్రభుత్వాసుపత్రి మంజూరు చేశారని, కానీ వైసీపీ ఐదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆసుపత్రిలో ఓపీ గదిని ఏర్పాటు చేశామని తెలిపారు. కొత్త ఆసుపత్రిలో పరికరాలు మార్చడానికి సమయం పడుతుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని పరికరాలు సక్రమంగా లేవని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఇంకా కావాల్సిన సౌకర్యాల గురించి తాను అసెంబ్లీలో చర్చిస్తానని తెలిపారు. గతంలో వైసీపీ తప్పిదం వల్ల పరికరాలు సక్రమంగా లేవని చెప్పారు. క్రిటికల్ కేర్ కోసం కేంద్రానికి ప్రతిపాదన పంపామని, మనకు నేషనల్ హైవే ఉంటేనే ఈ కేర్ మంజూరు అవుతుందని అందువల్ల మొదటగా నేషనల్ హైవే పనులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు ఆసుపత్రి డెలివరీల్లో రాష్ట్రంలోనూ మొదటి స్థానం నిలిచిందని, మొన్నటి రోజు జుబేదా అనే మహిళకు ప్రసవంలో ఐదు కేజీల బాలుడు సజావుగా డెలివరీ చేయడం వైద్యుల మంచి పనితనం అన్నారు. చెప్పిన మాటలు విని వాస్తవాలు తెలుసుకోకుండా బుట్టా రేణుక మాట్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ 90 శాతం మేరకు అమలు చేసిందని విజయోత్సవ సభ దిగ్విజయంగా చేశామన్నారు. మంత్రి నారా లోకేష్ సభకు హాజరు కాకుండా నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వాడి కోసం సురక్షితంగా మన ప్రాంతానికి తీసుకురావడానికి చేసిన కృషి ఫలితంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. మాజీ సీఎం జగన్ తమ హయాంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేశామని చెప్పడం చూస్తుంటే మన కర్నూలు జిల్లాలోని ఆదోని దగ్గర ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ పూర్తి అయ్యిందా అంటూ సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వైసిపి అడ్డు తగులుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మారని పాక్ వక్రబుద్ధి

### ఆపరేషన్ సిందూర్‌పై దృష్ప్రచారం - వీటిని షేర్ చేయొద్దని ప్రజలకు పీఐబీ పిలుపు




భారత్‌కు వ్యతిరేకంగా పన్నుతున్న కుట్రలు ప్రపంచం ముందు బట్టబయలవుతున్నా పాకిస్థాన్ తన వంకర బుద్ధిని మాత్రం మార్చుకోవడంలేదు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో పెద్దఎత్తున దుష్ప్రచారానికి తెరలేపిన పాకిస్థాన్, ఇంకా దాన్ని కొనసాగిస్తూనే ఉంది. పాకిస్థాన్, దాని అనుకూల సోషల్ మీడియా ఛానెళ్ల వేదికగా భారత్‌పై విషం చిమ్ముతోంది. ఏఐ జెనరేటెడ్ నకిలీ వీడియోలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే దుష్ట ప్రయత్నాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లినట్లుగా భారత ఆర్మీ పెద్దలు, సైనిక అధికారులు మాట్లాడుతున్నట్టు చిత్రీకరించిన ఏఐ నకిలీ వీడియోలను విస్తృతంగా షేర్ చేస్తోంది. అదే పనిగా పాకిస్థాన్ భారత్‌పై కొనసాగిస్తున్న పేక్ ప్రచారం పట్ల ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్న పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం తాజా దుష్ప్రచారంపైనా స్పందించింది. ఈ నకిలీ వీడియో సామాన్య ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ఉందని, ఇలాంటి ఫేక్ వీడియోలను ఎవరూ షేర్ చేయొద్దని పిలుపునిచ్చింది. ఏవైనా అనుమానిత కంటెంటును గుర్తిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం వాట్సప్ నంబర్ 8799711259కు మెయిల్ ద్వారా పంపాలని సూచించింది.

### ట్రంప్ ఓ వింత మనిషి..

# ఆయన వ్యవహార శైలి దారుణం

- గత 44 మంది అమెరికా అధ్యక్షుల సాంద్రాయానికి ఇది విరుద్ధం
- సుంకాలతో భారత్‌లోనూ ఉద్యోగాలపై ప్రభావం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు భారత్‌పై ప్రభావం చూపుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ పేర్కొన్నారు. ఇప్పటికే అనేక మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని అన్నారు. ట్రంప్ వ్యవహారశైలి, స్వభావం పూర్తి గందరగోళంగా ఉందని మండిపడ్డారు. సింగపూర్‌లో క్రెడాయ్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంప్రదాయ దౌత్య ప్రమాణాలను అమెరికా అధ్యక్షుడు గౌరవించడం లేదన్నారు. 'ట్రంప్ కన్నా ముందు 44 లేదా 45 మంది అధ్యక్షులుగా పనిచేసినప్పటికీ, వైట్ హౌస్ నుంచి ఈ రకమైన ప్రవర్తన ఎన్నడూ చూడలేదు. ఏ రకంగా చూసినా ఆయన అసాధారణ అధ్యక్షుడు. సంప్రదాయ దౌత్య ప్రమాణాలను ఆయన గౌరవించడం లేదు. నోబెల్ శాంతి బహుమతికి అర్హుడనని ఏ దేశాధినేత అయినా చెప్పడం విన్నామా? ప్రపంచంలోని అన్ని దేశాలు మా వద్దకే వచ్చి మోకరిల్లుతాయని చెప్పడం విన్నామా? భారత్, రష్యాలవి డెడ్ ఎకానమీలు అని చెప్పడం ఎప్పుడైనా విన్నామా? ఓ దేశాధ్యక్షుడి నుంచి వినిపించకూడని భాష ఇది. అందుకే ఆయనో అసాధారణ వ్యకి, ట్రంప్ ప్రవర్తన ద్వారా మా పనితీరును నిర్ణయించవద్దు" అని దాదాపు 1000 మందికిపైగా రియల్ ఎస్టేట్ డెవలపర్లు, కన్సల్టెంట్లు పాల్గొన్న ఈ సమావేశంలో శశిథరూర్ విజ్ఞప్తి చేశారు.

**ఉద్యోగాలపై ప్రభావం**

"సుంకాల ప్రభావం భారత్‌పై చూపిస్తోంది, ఇప్పటికే అనేక మంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. సూరత్లోనే ముత్యాలు, ఆభరణాల వ్యాపారంలో 1.35 లక్షల మందికి లేఆఫ్ లు విధించారు. సముద్రపు ఆహారం, తయారీ రంగంలోనూ ఈ ప్రభావం కనిపిస్తోంది. టారిఫ్ ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోంది. అనేక ఉత్పత్తుల ఎగుమతులు నిలిచిపోయాయి. అమెరికా మార్కెట్లోకి ప్రవేశించడం కష్టంగా మారింది" అని థరూర్ పేర్కొన్నారు. అయితే, అమెరికాతో భారత్ సంప్రదింపులు కొనసాగిస్తుండటం మంచి పరిణామమేనన్నారు. అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు ఇతర మార్కెట్లకూ మన ఎగుమతులను విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు.

# నేపాల్ అల్లర్లకు భారతీయ మహిళ బలి

### *హెూటల్‌కు నిప్పంటించిన నిరసనకారులు*



నేపాల్లో సోషల్ మీడియాపై నిషేధంతో యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో దేశ రాజధాని కాఠ్మాండూలోని పార్లమెంట్, అధ్యక్ష, ప్రధాని నివాసాల పైనా దాడులు చేశారు. ఆందోళనకారులు పెద్దఎత్తున నిరసనలకు పాల్పడుతున్న సమయంలో భారత్‌కు చెందిన ఓ మహిళ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన దంపతులు రాజేష్ దేవి గోలా (57), రాంవీర్ సింగ్ గోలా నేపాల్లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించడం కోసం ఈ నెల 7న అక్కడికి వెళ్లారు. కాఠ్మాండూలోని హెూటల్ హయత్ రీజెన్సీలో బస చేశారు. అదే సమయంలో నేపాల్లో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ నెల 9న రాత్రి సమయంలో నిరసనకారులు వీరు ఉంటున్న హెూటల్‌కు చుట్టుముట్టి నిప్పంటించారు. మంటలను ఆర్పడానికి అగ్నిమాపక బృందాలు ప్రయత్నించినప్పటికీ పరిస్థితులు చేయి దాటడంతో.. ఆ మంటల నుంచి తప్పించుకునేందుకు మరికొందరు వ్యక్తులతో పాటు భారతీయ జంట నాలుగో అంతస్తు నుంచి కిందకు దూకింది. ఈ ఘటనలో భార్య మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని సహాయక శిబిరానికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో నేపాల్లోని భారత రాయబార కార్యాలయం నుంచి కూడా తమకు ఎటువంటి సహాయం అందలేదని ఉత్తరప్రదేశ్‌లోని బాధిత కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. తమ తల్లి మృతి గురించి కూడా అధికారులు సమాచారం అందించలేదని వాపోయారు.

# భారత్‌ను వీడి వెళ్లండి

### *- పాకిస్థాన్ దంపతులకు కశ్మీర్ కోర్టు ఆదేశం*



నిజాలు దాచి, అక్రమంగా భారత్లో ఉండాలనుకున్న పాకిస్థాన్ దంపతులకు జమ్మూకశ్మీర్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ క్రమంలో వారు దేశాన్ని వీడాలని కోర్టు ఆదేశించింది. 1988లో పాకిస్థాన్‌కు చెందిన మహమ్మద్ ఖలీల్ ఖాజీ, ఆయన భార్య ఆరిఫా ఖాజీలు భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి శ్రీనగర్లోనే ఉంటున్నారు. 1989లోనే వాళ్ళు దేశాన్ని విడిచి వెళ్లాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే, తాము భారత పౌరసత్వం పొందామని, తమ ఆస్తులు కూడా ఇక్కడే ఉన్నాయంటూ ఆ ఉత్తర్వులను ఖలీల్ సవాల్ చేశారు. 1945లో తాను శ్రీనగర్‌లో జన్మించి, చిన్నతనంలో పాకిస్థాన్‌కు వెళ్లినట్లు ఆయన తప్పుడు పత్రాలు కూడా సృష్టించారు. ఖలీల్ వాదనలను కోర్టు తిరస్కరించింది. దీన్ని వాళు హైకోర్టులో సవాల్ చేయగా తాజాగా విచారణ జరిగింది. దంపతులు భారత్‌లో ఉండేందుకు తప్పుడు పత్రాలు సృష్టించిన విషయాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. వారు దేశం వీడాలని ఆదేశించింది.

# ఉపరాష్ట్రపతి ప్రమాణానికి రాహుల్ డుమ్మా

### *మండిపడుతున్న ఎన్డీఏ ప్రతినిధులు*



భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ గైర్హాజరు కావడంపై భాజపా జాతీయ ప్రతినిధి ప్రదీప్ భండారీ ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు.

"రాహుల్ గాంధీ భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ద్వేషిస్తారు. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరించారు. కొన్ని రోజుల కిందట ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనలేదు. భారత రాజ్యాంగాన్ని అవమానించే వ్యక్తి ప్రజా జీవితంలో ఉండటానికి అర్హత ఉందా?" అని భండారి మండిపడ్డారు.

"రాహుల్‌కు సెలవుల్లో మలేషియాకి వెళ్లడానికి సమయం ఉంది. కానీ.. అధికారిక రాజ్యాంగ కార్యక్రమానికి రావడానికి తీరిక లేదా? రాహుల్ భారత ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ఆయన భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. మరోపక్క.. ఎన్డీయే కూటమిలోని శివసేన అధినేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిండే కూడా ప్రతిపక్ష నేతల తీరుపై తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగ కార్యక్రమాల్లో ప్రతిపక్షాలు రాజకీయాలు చేయకూడదని అన్నారు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు ఉదిత్ రాజ్ మాట్లాడుతూ.. "ప్రతిపక్ష నేత ప్రతి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలనే నిబంధన లేదు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ చీఫ్, పార్టీ తరపున ప్రాతినిధ్యం వహించారు. భాజపానే రాజ్యాంగాన్ని ద్వేషిస్తోంది. వారు రాజ్యాంగాన్ని తారుమారు చేస్తున్నారు" అని పేర్కొన్నారు.

# హై సెక్యూరిటీ జోన్‌లో రీల్స్, ఫోటోలపై నిషేధం

### *సర్క్యులర్ జారీ చేసిన సుప్రీం కోర్టు*



సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. ఈ నెల 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్లో మాత్రమే నిర్వహించాలని సుప్రీం కోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది."ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం" అని సర్క్యులర్లో పేర్కొంది. హై సెక్యూరిటీ జోన్లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్లో పేర్కొంది.

# దాయాది పాక్‌కు శృంగభంగం

***ఐరాసలో అభాసుపాలైన పాకిస్థాన్***




ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్థాన్‌కు ప్రపంచ వేదికపై మరోసారి అవమానం తప్పలేదు. పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించే దేశమని మానవ హక్కుల న్యాయవాది హిల్లెల్ న్యూయర్ ఆరోపించడంతో దాయాది దేశం అభాసుపాలైంది. అసలేమైందంటే..? హమాస్ నేతలను లక్ష్యంగా చేసుకొని ఖతార్‌లో ఇజ్రాయెల్ చేసిన దాడులపై ఐక్యరాజ్య సమితిలో చర్చలు జరిగాయి. ఇందులో భాగంగా మానవ హక్కుల న్యాయవాది, యూఎన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హిల్లెల్ న్యూయర్ మాట్లాడుతూ.. ఖతార్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 2012నుంచి ఖతార్ హమాస్ రాజకీయ కార్యాలయాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు పాల్పడిందనే విషయాన్ని ఖండించినందుకు యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్‌ను హిల్లెల్ తప్పుబట్టారు. 2011లో పాకిస్థాన్‌లో అల్–ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా చంపినప్పుడు.. అప్పటి యూఎన్ చీఫ్ తగిన న్యాయం జరిగిందని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. దీంతో యూఎన్‌లో ఉన్న పాకిస్తాన్ ప్రతినిధి హిల్లెల్ ప్రసంగాన్ని మధ్యలో అడ్డుకొని అభ్యంతరం తెలిపారు. బిన్ లాడెన్ గురించి సభలో ప్రస్తావించడంపై మండిపడ్డారు. తమ దేశంపై చేసే నిరాధారమైన ఆరోపణలను తిరస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం హిల్లెల్ మైక్‌ను పునరుద్ధరించిన యూఎన్ఎచ్ఆర్సీ చైర్మన్ నాలుగు సెకన్లలో ప్రసంగాన్ని ముగించాల్సిందిగా ఆయనకు సూచించారు. దీంతో ఆగ్రహించిన హిల్లెల్ పాకిస్థాన్ కూడా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశమేనని.. ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదులను పోషిస్తోందని పేర్కొంటూ ప్రసంగాన్ని ముగించారు. దీంతో తెల్లమొహం వేయడం పాక్ వంతైంది.

# 'గల్వాన్'కు అమెరికా పురి

**- చైనా విద్యుదయస్కాంత ఆయుధాలు వాడిందంటూ వ్యాఖ్య**

**- సెనెటర్ బిల్ హాగెర్టీ సంచలన వ్యాఖ్యలు**



అమెరికా సెనెటర్ బిల్ హాగెర్టీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సైనికులను కరిగించేందుకు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను వాడిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందట సరిహద్దు ఘర్షణ సందర్భంగా డ్రాగన్ వాటిని మోహరించిందని పేర్కొన్నారు. పరోక్షంగా గల్వాన్ ఘర్షణను ప్రస్తావించారు. "సుదీర్ఘకాలంగా చైనా, భారత్ మధ్య సంబంధాలు విశ్వాసలేమితో కొనసాగుతున్నాయి. ఐదేళ్ల క్రితం వివాదాస్పద సరిహద్దువద్ద ఘర్షణపడ్డాయి. అప్పుడు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను ఉపయోగించింది" అని బిల్ వ్యాఖ్యలు చేశారు. భారత్–చైనా సైనికుల మధ్య 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ జరిగింది. ఈ సమయంలో ఇరు దేశాల సైనికులు రాళ్లు, కర్రలతో తలపడ్డారు. ఈ ఘర్షణల్లో 20మంది భారత జవాన్లు అమరులయ్యారు. తమవైపు ఐదుగురు సైనికులు మరణించినట్టు చైనా చెప్పింది. అయితే మృతుల సంఖ్య అంతకంటే ఎక్కువే ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటన తర్వాత రెండు దేశాల సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే.

అయితే, ఇటీవల కాలంలో రెండు దేశాల సంబంధాలు కాస్త మెరుగుపడుతోన్న వాతావరణం నెలకొంది. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గతేడాది కీలక గస్తీ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. 2020నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. ఎస్సీఓ సదస్సులో పాల్గొన్నారు. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగిస్తోన్న తరుణంలో ఈ పర్యటన జరిగింది. ఇది అమెరికాకు పాకిచ్చింది. ఈ నేపథ్యంలోనే సెనెటర్ వ్యాఖ్యలు రావడం గమనార్హం.

ఇదిలా ఉంటే.. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమని దీనికిముందు అమెరికా రాయబారి సెర్గీ గోర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యూఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతోకంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు.

# మీకు.. అర్థమవుతుందా?

**భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా ప్రాధాన్యం - భారత్‌లో కాబోయే అమెరికా రాయబారి సెర్గీ సంచలన వ్యాఖ్యలు**



భారత్– అమెరికాల మధ్య టారిఫ్ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య సంబంధాలపై భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను యూఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని గోర్ పేర్కొన్నారు. ఈక్రమంలో దాన్ని చైనానుంచి దూరం చేయాల్సిఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు. యూఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువన్నారు. ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న అడ్డంకులు త్వరలోనే తొలగిపోతాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యూఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఇతర ప్రతినిధులను ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారని గోర్ పేర్కొన్నారు. వారు, అమెరికా వాణిజ్య ప్రతినిధి రాయబారి జామిసన్ గ్రీర్‌తో సమావేశమవుతారని వెల్లడించారు. సమావేశంలో ఆశించదగిన ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. అమెరికా ప్రజల ప్రయోజనాలు, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను తాము కుదుర్చుకుంటామన్నారు. నవంబరులో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉందని సెర్గీ గోర్ తెలిపారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నారన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు.

**భారత్‌పై సుంకాలకు.. జీ7 దేశాలపై ఒత్తిడి..!**

ఇదిలాఉండగా.. ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని అమెరికా చూస్తోంది. అందులో భాగంగా ఆయా దేశాలపై 50–100 శాతం సుంకాలు విధించాలని జీ7 దేశాలపై ట్రంప్ సర్కారు ఒత్తిడి చేసినట్టు తెలుస్తోంది. జీ7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం (అమెరికా కాలమానం ప్రకారం) వీడియో కాల్లో మాట్లాడుకున్నారు. ఇందులో సుంకాల విధింపుపై చర్చించుకున్నట్టు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

# అల్బేనియాలో 'మాయా'మంత్రి!

**కేబినెట్‌లోకి ఏఐ ఆధారిత అసిస్టెంట్ 'డియెల్లా'**

**పాలనా వ్యవస్థపై విశ్వాసం పెంచేందుకేనంటున్న ప్రధాని**



సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ సంచలనాలు సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. ప్రతీరంగంలో దాని వినియోగం పెరిగిపోతోంది. ఐరోపా దేశమైన అల్బేనియా మాత్రం ఈ అధునాతన సాంకేతికతను వినూత్నంగా ఉపయోగిస్తోంది. అవినీతిని నిరోధించేందుకు ఏఐ ఆధారిత అసిస్టెంట్ 'డియెల్లా'ను క్యాబినెట్ మంత్రిగా నియమించింది. ప్రపంచంలోనే ఈ తరహా నియామకం జరగడం ఇదే తొలిసారి. ఈ విషయాన్ని అల్బేనియా ప్రధాని ఎడీ రమ్మా ప్రకటించారు. అల్బేనియాలో డియెల్లా అంటే సూర్యుడు అని అర్థం. ఈ వర్చువల్ మహిళా మంత్రి ఆ దేశ సంప్రదాయ దుస్తులు ధరించినట్టుగా రూపొందించారు. ఆధునిక సాంకేతికత, సంస్కృతి సంప్రదాయాల మేళవింపుతో ఆ ఏఐ చాట్బాట్‌ను తీర్చిదిద్దారు. పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ విభాగాన్ని పర్యవేక్షించేందుకు ఈమెను నియమించారు. ఈ విభాగంలో భారీఎత్తున అవినీతి చోటుచేసుకుంటోందని అల్బేనియా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా, పాలనా వ్యవస్థపై విశ్వాసం పెరిగేలా దశలవారీగా ఈ తరహా సంస్కరణలు తీసుకువస్తామని ప్రధాని వెల్లడించారు.

ఈ ఏఐ వ్యవస్థ ద్వారా అవినీతిపై జరిపే పోరాటంలో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తామన్నారు. ఈ డియెల్లా.. పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ విధానాల్లో సమూల మార్పులు తీసుకురానుంది. ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రభుత్వ టెండర్లను పర్యవేక్షించనుంది. పక్షపాతం, ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేకుండా టెండర్లను మూల్యాంకనం చేయనుంది. పారదర్శకతతో పబ్లిక్ ఫండ్ కేటాయింపులు జరిగేలా చూడనుంది.

ఈ ఏఐ మంత్రి నియాకంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అల్బేనియా రాజకీయాల్లో ఏఐని ఏమార్చుతారని, డియెల్లా కూడా అవినీతి బారిన పడుతుందని కొందరు విమర్శించారు. మరికొందరు మాత్రం ప్రభుత్వం దూరదృష్టిని కొనియాడారు. ఈ ఏఐ మంత్రి నిర్ణయాలు ఆచరణలో ఎలా ఉంటాయో, వాటిని కోర్టులో సవాలా చేయొచ్చా..? అనే దానిపై మాత్రం ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టతా లేదు.

# అమెరికాలో భారత సంతతి వ్యక్తి హత్య

అమెరికా లో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. డాలస్ నగరంలోని ఓ మోటల్లో మేనేజర్‌గా పనిచేస్తున్న చంద్రమౌళి నాగమల్లయ్య(50)ను సహోద్యోగి కత్తితో నరికి చంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోటల్ మేనేజర్ నాగమల్లయ్య వద్ద మార్టినెజ్ అనే వ్యక్తి పని చేస్తున్నాడు. బుధవారం మల్లయ్య, మార్టినెజ్ల మధ్య చిన్న విషయంపై వాగ్వాదం జరిగింది. నిందితుడు మార్టినెజ్ మోటల్లో గదిని శుభ్రం చేస్తుండగా.. విరిగిపోయిన వాషింగ్‌మెషీన్‌ను ఉపయోగించవద్దని తెలిపాడు. ఈ విషయాన్ని తనకు డైరెక్ట్‌గా చెప్పకుండా మరో మహిళా ఉద్యోగితో చెప్పించడంతో మార్టినెజ్ ఆగ్రహానికి గురయ్యాడు. ఈక్రమంలో వీరి మధ్య వాగ్వాదం పెరగడంతో ఆవేశంలో మార్టినెజ్, మల్లయ్యను కత్తితో పలుమార్లు పొడిచాడు. అక్కడినుంచి పారిపోయేందుకు ప్రయత్నించిచగా, వెంటాడి.. అతని తలను నరికి చెత్తకుప్పలో పడేశాడు. ఈ దాడిని ఆపేందుకు బాధితుడి కుటుంబసభ్యులు ప్రయత్నించినప్పటికీ సాధ్యపడలేదు. ఈ హత్యపై భారత కాన్సులేట్ ఎక్స్‌లో స్పందించింది. మల్లయ్య హత్య తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వెల్లడించింది. బాధిత కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారికి సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది.

# బ్రాంకో టెస్ట్‌లో చెమటలు కక్కిన టీమిండియా ఆటగాళ్లు

ఆటగాళ్ల ఫిట్నెస్‌ను పరీక్షించేందుకు యో యో టెస్టుతోపాటు బ్రాంకో టెస్టును కూడా అమలుచేసేందుకు బీసీసీఐ ప్రయత్నాలు చేస్తోంది. మొన్నటివరకూ బ్రాంకో టెస్టును నిర్వహించేది లేదన్న వార్తలు వచ్చాయి. తాజాగా బీసీసీఐ షేర్ చేసిన వీడియోతో బ్రాంకో టెస్టు తప్పనిసరి చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. బ్రాంకో టెస్టును భారత క్రికెట్లో అమలుచేయాలని భావించిన స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ అడ్రియన్ రౌక్స్ ఎట్టకేలకు రంగంలోకి దిగాడు. బ్రాంకో టెస్ట్ డెమోకు సంబంధించిన వీడియోను బీసీసీఐ విడుదల చేసింది.

ఆసియా కప్-2025లో భాగంగా సెప్టెంబరు ఈ నెల 14న పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌కు టీమిండియా తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ క్రమంలో మైదానంలోనే రౌక్స్.. ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు నిర్వహించాడు. అయితే 'బ్రాంకో టెస్టు' డెమోలో టీమిండియా ఆటగాళ్లు చెమటలు గక్కారు. మొత్తంగా ఐదు సెట్లను అంటే.. 1200 మీటర్లను ఆరు నిమిషాల్లో పూర్తి చేయాలి.హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా చెమటలు గక్కగా.. రింకూ కిందపడిపోబోయాడు. మిగతా ఆటగాళ్లు సైతం పరుగు పూర్తి చేసేందుకు తీవ్రంగా కష్టపడ్డారు.

దీనిపై రౌక్స్ మాట్లాడుతూ ఇవాళ మనం చేసిన రన్ బ్రాంకో రన్.. ఇదేమీ కొత్తది కాదన్నాడు. కొత్త ప్రమాణం కూడా కాదు. విభిన్న క్రీడల్లో గత కొన్నేళ్లుగా బ్రాంకో టెస్టు ఉంది. మనం ఇప్పుడు ఇక్కడ రెండువిధాలుగా ఉపయోగించుకుంటాం. ఒకటి ట్రైనింగ్ మెకానిజం కోసం కాగా.. రెండోది ఫిట్నెస్ ప్రమాణాలను తెలుసుకొనేందుకు. ఈ టెస్టును ఎక్కడైనా చేయొచ్చు. విదేశాలకు వెళ్లినప్పుడూ ఇబ్బంది రాదు. వారి ఫిట్‌నెస్‌ను అంచనా వేసేందుకు ఈ విధానం ప్లేయర్లకు బాగుంటుంది. గత కొన్నేళ్లుగా క్రికెట్లో ఎన్నో మార్పులు వచ్చాయి. అద్భుతమైన నైపుణ్యాలు కలిగిన ప్లేయర్లు ఉన్నారు. అయితే, వారి కెరీర్‌ను మరింతకాలం కొనసాగేలా చేయడంలో సహకరిస్తాం. గాయాలను తగ్గించేందుకు చేయాల్సిందంతా చేస్తాం. మరిన్ని సీజన్లు ఆడేలా చూడాలి. భారత ఆటగాళ్లకు ఉన్న పని నిబద్ధత నన్నెంతో ఆకట్టుకుంది. ఐపీఎల్ సమయంలో చాలామంది క్రికెటర్లతో పనిచేసిన అనుభవం ఉందని అడ్రియన్ వెల్లడించాడు.



## బీసీసీఐ అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవమే..



బీసీసీఐ కొత్త అధ్యక్షుణ్ని ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశముందని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ అభిప్రాయపడ్డారు. నిజానికి షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 28న బోర్డు ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుతానికి ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ, అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశముందని తెలిపారు. నామినేషన్లు ప్రారంభమైన తర్వాత ఎవరు అధ్యక్ష పదవిని చేపట్టబోతున్నారో తెలుస్తుంది. కానీ, ఎన్నికలు జరుగుతాయని మాత్రం నేను అనుకోవడం లేదు. ఏకగ్రీవంగానే అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందని అరుణ్ ధుమాల్ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. బీసీసీఐ.. సభ్యులందర్నీ కూర్చుని నిర్ణయం తీసుకోనివ్వండి. ప్రస్తుతానికి, అందరూ తమ ప్రాతినిధ్యం మేరకు పేర్లు ఇవ్వాలి. ఆ జాబితా వెలువడిన తర్వాత, ఎవరు ఏ పదవిలో ఉంటారో స్పష్టత వస్తుందని ఆయన పేర్కొన్నారు.

బీసీసీఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ తప్పుకొన్న తర్వాత ప్రస్తుతానికి ఆ బాధ్యతలను వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా నిర్వహిస్తున్నారు. ఆయన 2020 నుంచి బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. బీసీసీఐ అధ్యక్ష పదవికి ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం సెప్టెంబర్ 28న ఎన్నికలు జరగనున్నాయి. కానీ అదే రోజున ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా టైటిల్ పోరుకి అర్హత సాధించినా.. దుబాయ్లో బీసీసీఐ నుంచి ప్రతినిధులు ఎవరూ ఉండకపోవచ్చు.

## బుమ్రా బౌలింగ్‌లో ఆరు సిక్సులు కొడతారట..

**- పాక్ మాజీ ఆల్‌రౌండర్ తన్వీర్ అహ్మద్ డప్పాలు**

ఆసియాకప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు సమయం దగ్గర పడుతున్నకొద్దీ పాక్ ఆటగాళ్ల ఓవర్ యాక్షన్ ఎక్కువవుతోంది. ఈ నెల 14న దుబాయ్ వేదికగా చిరకాల ప్రత్యర్థుల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ కోసం ఇరు జట్లు తమ అస్త్రశాస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. అయితే ఆసియాకప్‌లో పాక్‌పై టీమిండియాకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. మరోసారి దాయాదిపై జోరును కొనసాగించాలని సూర్యకుమార్ సేన సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్ కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ ఆల్ రౌండర్ తన్వీర్ అహ్మద్ నోటిదురుసు వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా సూపర్ స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌తో పాక్ యవ ఓపెనర్ సైమ్ అయూబ్ వరుసగా ఆరు సిక్సులు కొడతాడని తన్వీర్ డప్పాలు కొట్టాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన్వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దీంతో భారత అభిమానులు తన్వీర్‌కు కౌంటరిస్తున్నారు. బుమ్రా బౌలింగ్లో అయూబ్ కనీసం ఫోర్ అయినా కొట్టగలగా అని ఫ్యాన్స్ సెటైర్లు వేస్తున్నారు. కాగా ప్రపంచ క్రికెట్లో బుమ్రా నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. స్మిత్, రూట్, స్టోక్స్ వంటి వరల్డ్ క్లాస్ బ్యాటర్లు సైతం బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు ఇబ్బంది పడ్డారు. అటువంటిది అతడి బౌలింగ్‌లో ఆరు బంతుల్లో ఆరు సిక్సులు అంటే అది కలలో కూడా జరగదు. అయితే పాక్ జట్టులో అయూబ్ గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్నాడు. 41 టీ20ల్లో 816 పరుగులు చేశాడు. అంత మాత్రాన తన్వీర్‌కు ఇంత పొగరు మాటలు పనికిరావని భారత అభిమానులు తిప్పికొడుతున్నారు.

## దులీప్‌ట్రోఫీ ఫైనల్..

# పట్టు బిగించిన సెంట్రల్ జోన్



కెప్టెన్ రజత్ పాటీదార్, మిడిల్ ఆర్డర్ బ్యాటర్ యష్ రాథోడ్ సెంచరీలతో చెలరేగటంతో దులీప్‌ట్రోఫీ ఫైనల్లో సెంట్రల్‌జోన్ ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో సౌత్ జోన్‌ను 149 పరుగులకే కుప్పకూల్చిన సెంట్రల్.. రెండోరోజు శుక్రవారం ఆట ముగిసేసరికి ఐదు వికెట్ల నష్టానికి 384 పరుగులు చేసి ప్రస్తుతానికి 235 పరుగుల ఆధిక్యం సాధించింది. బౌలింగ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనతో సౌత్‌జోన్ వెన్ను విరిచిన సెంట్రల్ జోన్ స్పిన్నర్ సారాంశ్ జైన్ బ్యాటింగ్‌లోనూ రాణించడం విశేషం. యష్ రాథోడ్ (137: 188 బంతులు), సారాంశ్ జైన్ (47: 119 బంతులు) క్రీజ్‌లో ఉన్నారు. సెంట్రల్‌జోన్ బ్యాటర్లలో డానిష్ మలేవార్ 53(120 బంతులు), అక్షయ్ వాడ్కర్ 27 (60 బంతులు), శుభం శర్మ 6 (18 బంతులు), రజత్ పాటీదార్ 101 (115), ఉపేంద్ర యాదవ్ 5 (18) పరుగులు చేశారు.

సౌత్‌జోన్ బౌలర్లలో గుర్జప్‌నీత్ సింగ్ మూడు వికెట్లు తీసుకోగా.. నిధీష్, వాసుకి కౌశిక్ చెరో వికెట్ పడగొట్టారు.



# సచిన్, కోహ్లి నాకు మార్గదర్శకులు

ప్రపంచ క్రికెట్లో తనకు ఇద్దరే మార్గదర్శకులని.. వారిని చూస్తూ పెరిగానని భారత్ ఆటగాడు శుభమన్ గిల్ వెల్లడించాడు. భారత టెస్టు జట్టుకు సారథిగా మారిన అతడు.. వన్డేలు, టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. గిల్ ప్రస్తుతం ఆసియా కప్ కోసం దుబాయ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాను క్రికెటర్‌గా మారేందుకు కారణమైన దిగ్గజాల గురించి ఆసక్తికర విశేషాలు వెల్లడించాడు. తన తండ్రికి సచిన్ టెండూల్కర్ అంటే ఎంతో ఇష్టమని... అందుకే తనను క్రికెటర్‌గా మార్చినట్లు గిల్ తెలిపాడు. కోహ్లికి ఆటపై ఉన్న నిబద్ధతే తనకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించాడు. టాలెంట్, నైపుణ్యం ఉంటేనే సరిపోదు. ఆడాలనే తపన, అనురక్తి లేకపోతే సక్సెస్ కావడం చాలా కష్టం. ఈ విషయంలో విరాట్ కోహ్లి నిబద్ధతే నాకు స్ఫూర్తి. ప్రశంసల గురించి చూస్తూ కూర్చోకుండా నా బాధ్యతలు నెరవేర్చేందుకు చూస్తా. క్రికెట్లో నాకు ఇద్దరు మార్గదర్శకులు. దిగ్గజ ఆటగాడు సచిన్ అంటే మా నాన్నకు చాలా ఇష్టం. నేను క్రికెట్లోకి రావడానికి అతడే కారణం. సచిన్ 2013లో రిటైర్ అయితే.. నేను 2011-19 సమయంలోనే క్రికెట్ ఆడటం ఎలాగో అర్థం చేసుకున్నా. కేవలం నైపుణ్యమే కాకుండా.. మానసికంగా, వ్యూహాత్మకంగా గేమ్ గురించి ఆలోచించడం మొదలుపెట్టా. విరాట్ కోహ్లితో కలిసి ఆడే అవకాశం నాకు వచ్చింది. అప్పట్నుంచి చాలా దగ్గరగా విరాట్‌ను గమనించా. ఆట పట్ల అతడి నిబద్ధత అద్భుతమని గిల్ కొనియాడాడు.




# ప్లీజ్..ఒక్క సెంచరీ చేసి మా నాన్న పరువు కాపాడు..

ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా మధ్య జరిగే అత్యంత ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ ముందు ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ విషయంలో ఆసీస్ మాజీ ఓపెనర్ మ్యాథ్యూ హేడెన్ చేసిన ఒక సవాల్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆస్ట్రేలియా క్రీడా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న హేడెన్ కుమార్తె గ్రేస్ హేడెన్ కూడా యాషెస్ సిరీస్‌లో కనీసం ఒక్క సెంచరీ అయినా చేయాలని రూట్‌ను కోరాల్సి వచ్చింది. అసలేం జరిగిదంటే..



ఈ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి ఉంటుంది. ఇక్కడ సెంచరీ చేసినా, ఐదు వికెట్ల ప్రదర్శన చేసినా చాలు ఆ ఆటగాడి పేరు మారుమోగిపోతుంది. ఈ ఏడాది ఆస్ట్రేలియా వేదికగా యాషెస్ సిరీస్ జరగనుంది. ఈ క్రమంలో ఆసీస్ మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ ఇచ్చిన ఒక ప్రకటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం టెస్టుల్లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న క్రికెటర్ జో రూట్. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ (15,921) రికార్డుకు చేరువగా ఉన్న ఆటగాడు కూడా అతడే. మరో 2,400 పరుగులు చేస్తే ఆ రికార్డు సొంతమవుతుంది. ఈ క్రమంలో రాబోయే టెస్టు సిరీస్ రూట్‌కు అత్యంత కీలకం. అయితే, ఆసీస్ మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ మాత్రం రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఓ సవాల్ విసిరాడు. యాషెస్ సిరీస్‌లోనూ రూట్ తప్పక రాణిస్తాడని, ఒక వేళ రూట్ ఒక్క సెంచరీ కూడా చేయకపోతే తాను మెల్బోర్న్ క్రికెట్ మైదానంలో 'నగ్నంగా నడుస్తా' అని సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు.

హేడెన్ కామెంట్లకు విపరీతమైన స్పందన వచ్చింది. అందులో హేడెన్ కుమార్తె, క్రీడా వ్యాఖ్యాత గ్రేస్ హేడెన్ కూడా ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా రూట్‌కు గ్రేస్ ఓ విన్నపం చేసింది. ప్లీజ్ రూట్.. ఒక్క సెంచరీ అయినా చెయ్.. మా నాన్నని కాపాడు అని కామెంట్ సెక్షన్లో పోస్టు చేసింది. అయితే రూట్‌కు ఆసీస్ గడ్డపై ఒక్క టెస్టు శతకం కూడా లేకపోవడం గమనార్హం. దీంతో ఆసీస్ బౌలర్లు రూట్ విషయంలో ఎలా కట్టడి చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ఏడాది నవంబర్ 21 నుంచి పెర్త్ వేదికగా తొలి టెస్టు మొదలుకానుంది. మెల్బోర్న్‌లో నాలుగో టెస్టు మ్యాచ్ జరగనుంది.

చైతన్య రథం సినిమా
శనివారం 13 సెప్టెంబర్ 2025


## సోషల్ మీడియాకూ స్వీటీ బ్రేక్



కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న స్వీటీ అనుష్క.. ఇక సోషల్ మీడియాకూ దూరంగా ఉండనున్నట్టు ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నానంటూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. "స్క్రోలింగ్ లైఫ్‌కు కొంతకాలం దూరంగాఉండి.. నిజమైన ప్రపంచానికి దగ్గరవ్వాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందు కొస్తా' అంటూ లెటర్ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా? అని అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారం లోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్లతో ఫోన్లో మాట్లాడి సినిమా విశేషాలతోపాటు కొన్ని ఆసక్తి కర విషయాలను పంచుకున్నారు.తాను కొన్ని రోజులుగా ఎక్కడికీవెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాదినుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ క్రైమ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకు ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది.

## సక్సెస్ కావాలంటే రిస్క్ తప్పదు..

అగ్ర కథానాయిక సమంత మహిళలను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. నటిగానే కాకుండా హెల్త్ పాడ్ కాస్ట్‌తో అవగాహన కల్పిస్తుంటారు. తాజాగా ఆమె తన 15ఏళ్ల కెరీర్‌గురించి మాట్లాడారు. ఎన్నో విజయవంతమైన చిత్రాల తర్వాత తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని స్వీకరించినట్టు చెప్పారు. ఒక స్టార్‌గా తాను ఎంతోమందికి స్ఫూర్తిగా ఉండాలని అనుకుంటున్నట్టు చెప్పారు. తన ఇన్‌స్టాలో ఓ వీడియో పోస్టుచేస్తూ.. "నటీమణులకు కెరీర్‌పరంగా తక్కువ సమయం ఉంటుందని నేను భావిస్తాను. స్టార్డమ్,కీర్తి,గుర్తింపు ఇవన్నీ ఉత్సాహాన్నిస్తాయి. కానీ, ఇవే శాశ్వతం కాదు. స్టార్‌గా కొనసాగుతున్నప్పుడు కొందరిలో అయినా స్ఫూర్తి నింపగల గాలి. నలుగురిపై ప్రభావం చూపాలని ఎవరికి వారు సొంతంగా అనుకోవాలి. నా చుట్టూ నన్ను ప్రోత్సహించేవారు ఉన్నందుకు ఎంతో ఆనందంగా ఉన్నాను. వారు నాకు ఎప్పుడూ మార్గ నిర్దేశం చేస్తుంటారు. ఏవిషయంలోనైనా ధైర్యంగా ముందడుగు వేసి రిస్క్ తీసుకొనే మహిళలే విజయం సాధిస్తారు. ఈ విషయాన్ని నేను కచ్చితంగా చెప్పగలను. మనల్ని మనం నమ్మినప్పుడే పురోగతి సాధ్యం. దూరదృష్టి ఉన్న ప్రతి మహిళ నలుగురిలోకి వచ్చి తన ఆలోచనలను పంచుకోవాలి. ఎందుకంటే ప్రపంచం వారి నాయకత్వాన్నే కోరుకుంటోంది" అని అన్నారు.

## గ్లోబల్ స్థాయికి తెలుగు సినిమా

తెలుగు సినిమా గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్ఓ) కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని ప్రశంసించారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎన్ఎస్ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలు తుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో ఎన్ఎస్ఓ క్యాంపస్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని, క్యాంపస్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.





## ఇంటి కథతో సినిమాను గెలిచా..!

దర్శకురాలిగా తొలి ప్రయత్నంలోనే అనుపర్ణ రాయ్ ప్రపంచవ్యాప్త గుర్తింపు సాధించారు. వెనిస్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఒరిజొంటి విభాగంలో అవార్డుల అందు కున్న తొలి భారతీయురాలిగా ఘనత సాధించారు. 'సాంగ్స్ ఆఫ్ ఫర్గాటెన్ ట్రీస్'కుగానూ ఆమెకు ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా అనుపర్ణ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను తెరకెక్కించిన సినిమా భౌగోళిక, సాంస్కృతిక, భాషా పరిధులుదాటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం ఆనందంగా ఉందన్నారు. తొలి సినిమా కాబట్టి ఇదెంతో ప్రత్యేకమన్నారు. "నా స్వస్థలం పశ్చిమ బెంగాల్‌లోని గిరిజన గ్రామం నారాయణపుర్. ఆంగ్ల సాహిత్యంలో డిగ్రీ కోసం ఢిల్లీ వెళ్లాల్సి వచ్చింది. ఆ సమయంలోనే.. నేను ఏదైనా రాయగలనన్న నమ్మకం ఏర్పడింది. రచయితగా స్థిరపడాలని నిర్ణయించుకున్నా. అక్కడ నా మెంటార్స్ ద్వారా ప్రపంచ సినిమాపై అవగాహన కలిగింది. సినిమా తెరకెక్కించే విధానాన్ని అర్థం చేసుకుని, నేనూ అలాంటి కంటెంట్ క్రియేట్ చేయాలనుకున్నా. మా నానమ్మకు బాల్యంలోనే వివాహమైంది. అప్పటికి 30ఏళ్ల వయసున్న మా తాతకు.. ఓ కూతురు (తొలి భార్య సంతానం) ఉంది. దాదాపు ఇద్దరిదీ ఒకే వయసు కావడంతో ఫ్రెండ్స్‌లా ఉండే వారు. తాత మరణానంతరం.. ఉద్యోగాలు చేస్తూ వాళ్లే కుటుంబాన్ని ముందుకు నడిపించారు. ఆ స్ఫూర్తితోనే నా తొలి సినిమా కథను రాశా" అని తెలిపారు. ముంబయికి వలస వెళ్లిన ఇద్దరు మహిళల కథే 'సాంగ్స్ ఆఫ్ ఫర్గాటెన్ ట్రీస్'.

## పాలిటిక్స్‌కు వెళ్తే హీరోనే..

ప్రతి నాయకుడి పాత్రలతో జగపతిబాబు వరుస సినిమాలతో మెప్పిస్తున్నారు. తాజాగా 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన సినిమా నేడు ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని ప్రచారంలో భాగంగా ఈ చిత్రబృందం 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో'లో సందడి చేసింది. అందులో జగపతిబాబు పొలిటికల్ కామెంట్‌తో నవ్వులు పూయించారు. ఈ కార్యక్రమంలో కొందరు 'పుష్ప–2' స్కిట్‌ను ప్రదర్శించారు. ఆ సినిమాలో జగపతిబాబు కేంద్ర మంత్రి కొగటం వీర ప్రతాప్‌రెడ్డి పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. దీని గురించి చెబుతూ ఆయన



సరదా కామెంట్ చేశారు. "నేను ఇప్పటివరకూ విలన్‌గా నటిస్తున్నాను. రాజకీయాల్లోకి వస్తే హీరో అవుతాను. ఎందుకంటే ఆ రంగంలో ప్రతినాయకులు (ప్రత్యర్థులు) ఎక్కువ. అప్పుడు నేనే హీరో" అంటూ నవ్వులు పూయించారు.

### 'దృశ్యం'చూసి నా భర్త భయపడ్డాడు: నటి శ్రియ

ఇక ఈ షోలో పాల్గొన్న శ్రియ తన భర్త ఆండ్రీను తొలిసారి కలిసిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "నేను పొరపాటున విమాన టికెట్ ఒక ప్రాంతానికి బదులు మరో ప్రాంతానికి బుక్ చేసుకున్నా. దీంతో ఒంటరిగా మాల్దీవులకు వెళ్లాల్సివచ్చింది. అక్కడే ఆండ్రీని తొలిసారి కలిశాను. ఒకరికొకరం తెలియకుండానే ఆ ట్రిప్‌ను ఎంజాయ్ చేశాం.

మేమిద్దరం కలిసి చూసిన మొదటి సినిమా 'దృశ్యం'. ఆ మూవీ చూసి ఆండ్రీ భయపడ్డాడు" అని శ్రియ గుర్తు చేసుకున్నారు. 'మిరాయ్'లో శ్రియ తేజ సజ్జాకు తల్లిగా నటించిన విషయం తెలిసిందే. నేడు ప్రేక్షకుల ముందుకువచ్చిన 'మిరాయ్' విజువల్ వండర్‌గా ప్రశంసలు అందుకుంటుంది.



### 'బృందా' సీక్వెల్‌తో
## ఓటీటీకి త్రిష

స్టార్ బ్యూటీ త్రిష ఇటీవలి కాలంలో చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తోంది. ఆమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని అందుకుంటున్నాయి. అయితే, తన కెరీర్‌లో త్రిష నటించిన తొలి వెబ్ సిరీస్ 'బృందా' ప్రేక్షకులను అలరించడంలో సక్సెస్ అయింది. 2024లో వచ్చిన థ్రిల్లింగ్ వెబ్ సిరీస్ ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ సోని లివ్‌లో స్ట్రీమింగ్ అయింది. ఈ వెబ్ సిరీస్‌కు ప్రేక్షకులనుంచి సాలిడ్ రెస్పాన్స్ దక్కింది. ఈ వెబ్ సిరీస్‌లోని ట్విస్టులు ప్రేక్షకులను థ్రిల్ చేశాయి. అయితే, ఇప్పుడు ఈ సిరీస్‌కు సీక్వెల్‌ను తీసుకొస్తుంది త్రిష. ఇప్పటికే బృందా సీజన్–2 షూటింగ్ ముగిసిందని.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో సిరీస్ బిజీగా ఉందని మేకర్స్ చెబుతున్నారు. ఇక ఈ సిరీస్‌లో త్రిష మరోసారి ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని మేకర్స్ తెలిపారు. సూర్య మనోజ్ వంగాల డైరెక్ట్ చేస్తున్న ఈ థ్రిల్లర్ సిరీస్‌లో రవీంద్ర విజయ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సిరీస్‌ను త్వరలోనే సోని లివ్‌లో స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.

## ఓటీటీలోకి పరదా

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా'. భిన్నమైన కథాంశంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సినిమా అందరినీ ఆలోచింపచేసింది. ఇప్పుడీ చిత్రం సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా సడన్‌గా అమెజాన్‌లో సినిమా ప్రత్యక్షమైంది. ప్రస్తుతం తెలుగు, మలయాళంలో ఇది అందుబాటులోకి వచ్చింది. కథేంటంటే..: పడతి అనే కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఆ ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదాలేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్‌మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సివస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీత), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు వెనక చరిత్ర ఏమిటి? సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా? అనేదే సినిమా కథ.

